

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

శనివారం 7 ఫిబ్రవరి 2026 పేజీలు 8





## పాలమూరు అభివృద్ధే లక్ష్యం..

- బరిలోకి ప్రసన్న ఆనంద్‌గౌడ్
- 49వ వార్డులో విస్తృత ప్రచారం

**మహబూబ్‌నగర్, సూర్యబ్యూరో:** మహబూబ్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ మరోసారి ఎన్నికల బరిలోకి దిగారు. కార్పోరేషన్‌గా అవతరించిన తర్వాత 49వ వార్డు నుండి తన సతీమణి ప్రసన్నను కార్పోరేటర్‌గా బరిలోకి దింపారు. చైర్మన్‌గా, సీనియర్ నాయకునిగా ఎంతో అనుభవం ఉన్న ఆనంద్‌గౌడ్ పట్టణ ప్రజలతో అనేకమంది ప్రముఖులతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. ఈసారి జరుగబోయే మేయర్, డిప్యూటి మేయర్, కార్పోరేటర్ ఎన్నికల్లో మరోసారి సత్తాచాటి తనఅదృష్టాన్ని పరిక్షించుకొనేందుకు ఆయన సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఎమ్మెల్యే కూడా సానుకూలంగా ఉండడం వల్ల ఈ ఎన్నికలను ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ మేయర్ పదవి బిసి మహిళకు కెటాయించడం వల్ల ఆనంద్ గౌడ్‌కు అదృష్ఠంగా మారింది. పార్టీ శ్రేణులను కలుపుకొని ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందరి సహకారంతో కార్పోరేటర్‌గా గెలు పొంది ఆ తరువాత మేయర్



2లో

## ఉన్నత విద్యావంతుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

- 16వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి డీ సరస్వతి జనార్ధన్







**మద్దూరు సూర్యన్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 16 వ వార్డు అభివృద్ధికి కృష చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరస్వాతి జనార్ధన్ అన్నారు శుక్రవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా 16వ వార్డులో పార్టీ మద్దతు దారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి జనార్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీలో నేను 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కృషితో ఇప్పటికే అండర్ డ్రైనేజీ నిర్మాణం,సీసీ రోడ్ల మిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి

మిగతా 2లో

## పెబ్బేరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

- రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం మున్సిపాలిటీకే 54 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాం
- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా

మిగతా 2లో

## ప్రజల కోరికతోనే బరిలో.. అందరిలో ఒకడిగా మెలిగా..

- అందుకే అనూహ్య ఆదరణ
- నా గెలుపు నల్లేరు మీద నడికే
- కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బాదం రమేష్





**నాగర్‌కర్నూల్ రూరల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ మున్ని పాలిటీ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బాదం రమేష్ బరిలో నిలిచారు. గతంలో రెండు పర్యాయాలు గెలిచిన అనుభవం ఉన్న ఆయనపై ఎనిమిదో వార్డు ప్రజలు మరోసారి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిని స్వయంగా కలిసి ఎనిమిదో వార్డులో బాదం రమేష్‌కే టికెట్ ఇవ్వాలని ప్రజలు కోరడంతో, తనపై ఉన్న నమ్మకంతో పార్టీ అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాదం రమేష్ సూర్య న్యూస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

**ప్రశ్న:** నాగర్‌కర్నూల్ మున్ని పాలిటీ ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మీకు అవకాశం ఎలా వచ్చింది?

**బాదం రమేష్:** ఎనిమిదో వార్డు ప్రజలే స్వయంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిని కలిసి నన్నే అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. నా మీద ఉన్న నమ్మకంతో కాంగ్రెస్‌పార్టీ ఈబాధ్యత నాకు అప్పగించింది. ఇది నాకు గర్వకారణం.

**ప్రశ్న:** గతంలో రెండు పర్యాయాలు భారీ మెజార్టీతో గెలిచారు. ఈసారి కూడా అదే నమ్మకంతో పోటీ చేస్తున్నారా?

**బాదం రమేష్:** అవును. నేను గతంలో రెండు సార్లు భారీ మెజార్టీతో గెలిచాను. ప్రజలతో నిత్యం ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే నా రాజకీయ విధానం. అందుకే ఈసారి

మిగతా 2లో

## పాలమూరు అభివృద్ధే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)



పదవి కోసం ప్రయత్నాలు చేస్తారని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. సౌమ్యుడిగా, యువనాయకుడిగా, వార్డు ప్రజలతో ఎంతో సంబంధాలు కలిగిన ఆనంద్ గౌడ్ తన భార్యను భారీ మేజార్టీతో గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. వార్డు సమస్యలతో పాటు ప్రజా సమస్యలను కూడా పరిష్కరించేందుకు ఆయన కృషి చేస్తున్నారు. బి.కె.రెడ్డి కాలనితో పాటు మిగితా ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)



శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని 1,2,3, 4,5,6వ వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గంధం కుసుమ ఉత్తమ్, రెండవ వార్డు అభ్యర్థి, సుమిత్రఎల్లారెడ్డి,మూడో వార్డు అభ్యర్థి వెంకటరమణ, నాల్గవ వార్డు అభ్యర్థి జములమ్మ, ఐదవ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి శివ, ఆరవ వార్డు అభ్యర్థి తాటికొండ కృష్ణ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డితో కలిసి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పెబ్బేరు పట్టణంలో పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలోనే పెబ్బేరు మునిసిపాలిటీలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీలోనే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు,ఆర్టీసీలో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు. అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు పట్టణమాజీఅధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి,గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రాంచంద్రారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు, రాజశేఖర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యవంతుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభ్యర్థి మద్దతు దారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోరికతోనే బరిలో.. అందరిలో ఒకడిగా మెలిగా..

(మొదటి పేజీ తరువాయి)







కూడా ప్రజలే గెలిపిస్తారనేపూర్తినమ్మకం ఉంది.

**ప్రశ్న:** మీరు గతంలో పదో వార్డు నుంచి పోటీ చేసి గెలిచారు. ఇప్పుడు ఎనిమిదో వార్డుకు రావడం వల్ల ఏమైనా ఇబ్బంది ఉంటుందా?

**బాదం రమేష్:** నాగర్ కర్నూల్‌లోని 24 వార్డుల్లో ఎక్కడ నిలబడ్డా ప్రజలు నన్ను గెలిపిస్తారనే నమ్మకం నాకు ఉంది. గతంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకోవడమే నాకు బలంగా నిలుస్తున్నాయి.

**ప్రశ్న:** ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు మీపై నమ్మకం ఉంచారు. ఈ వార్డు ప్రజలు కూడా అదే విధంగా నమ్ముతారా?

**బాదం రమేష్:** గత వారం రోజులుగా ఎనిమిదో వార్డులో ఇంటింటా తిరుగుతున్నాను. గతంలోనే ఇక్కడ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం దగ్గరుండి చేయించాను. అందుకే ఈ కాలనీవాసులకు నాపై ప్రత్యేకమైన అభిమానం ఉంది.

**ప్రశ్న:** ఎనిమిదో వార్డులో మీరు చేసిన ముఖ్యమైన అభివృద్ధి పనులేవి?

**బాదం రమేష్:** గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్లు లేకపోవడంతో వెంటనే నీటి లైన్లు వేయించాం. కరెంటు లేని ప్రాంతాల్లో ఇటీవలే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశాం. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిగారితో మాట్లాడి బోరు వేయించాం. ప్రజలకు అవసరమైన పనులు ఎప్పుడూ ఆలస్యం చేయలేదు.

**ప్రశ్న:** ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉన్నాయా?

**బాదం రమేష్:** కొంత పని మిగిలి ఉంది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఆగిపోయాయి. కోడ్ ముగిసిన వెంటనే మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తిగా పూర్తి చేస్తాం.

**ప్రశ్న:** మీ కుటుంబం నుంచి ఇప్పటికే రెండు టర్ములు గెలిచి ప్రజలకు సేవ చేశారు. మీపై లేదా మీ కుటుంబంపై వ్యతిరేకత లేదంటారా?

**బాదం రమేష్:** ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేకత ఉండదు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి మాయమాటలు చెప్పే వ్యక్తిని కాదు నేను. గతంలో ఈ వార్డు ప్రజలకు నేను ఏం చేశానో వాళ్లకే తెలుసు. చేసిన పనులే నా ప్రచారం.

**ప్రశ్న:** ఎనిమిదో వార్డు ప్రజలకు మీరు చెప్పే ముఖ్య సందేశం ఏమిటి?

**బాదం రమేష్:** ప్రజల ఆశీర్వాదంతో మరోసారి గెలిపిస్తే, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేసి ఎనిమిదో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను. ప్రజలతో ఉండే నాయకుడిగానే ఎప్పటికీ కొనసాగుతాను.

# హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం : ఎంపీ



**సూర్య న్యూస్ /ఆత్మకూరు:** రాష్ట్రంలో హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం అని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలో మున్సిపల్ ఎలక్షన్ లో భాగంగా మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కౌన్సిలర్గా నిలబడిన వారిని ప్రజలకు పరిచయం చేస్తూ ఆత్మకూరు గాంధీచౌక్ లో కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బిజెపి చేస్తున్న దేశవ్యాప్త అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రపంచ దేశాలే భారత్ ముందు మోకరిల్లుతున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అందులో ఒక్కటి కూడా పారదర్శకంగా లేదని, ఆత్మకూరులోని ఇదే గాంధీచౌక్లో రెవిన్యూ డివిజన్ ఒక నెల లోపల తెస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ప్రస్తుత మంత్రి ఎక్కడున్నారని ప్రశ్నించారు. రెవిన్యూ డివిజన్ కొరకు గత ప్రభుత్వంలో ధర్నాలు కూడా చేశామన్నారు. రాష్ట్రం మార్పు కావాలి మార్పు కావాలని అన్నారు గానీ రెండు సంవత్సరాల ఆత్మకూర్ లో ఎలాంటి మార్పు లేదని ఆమె అన్నారు. అనేక హామీలు ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెప్పాలని ఆమె అన్నారు. రాష్ట్రానికి వస్తున్న నిధులలో 60 శాతం కేంద్రానివి 40 శాతం రాష్ట్రాన్ని అయితే కేంద్రం ఇస్తున్న నిధులతో నాటకాలు ఆడి కేంద్రపథకాల పేరు మార్పిడి చేసి పబ్బం కడుపుకుంటున్నారని, రాష్ట్రంలో నిధులు లేవు, నిధులు వచ్చే పరిస్థితుల్లో కూడా ఈ ప్రభుత్వం వసతులు కల్పించడం లేదని ఆమె ఘాటుగా విమర్శించారు. ఆత్మకూర్ మున్సిపాలిటీని బిజెపి ని మెజార్టీతో గెలిపిస్తే మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు తెచ్చి ఆత్మకూర్ ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, ఆత్మకూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు మండ్ల సురేష్, ఆత్మకూర్ మాజీ కౌన్సిలర్ మహేశ్వరి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్, నారాయణపేట మున్సిపల్ ఇంచార్జి బొక్క బాల్రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కొండాపురం రాము, శివ శంకర్, ఆనంద్ సమద్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు మున్సిపల్ అభివృద్ధికి మలుపు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- వార్డులలో ముమ్మర ప్రచారం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కాంగ్రెస్ గెలుపు మున్సిపల్ అభివృద్ధికి మలుపు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టీపీసీసీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, ఎన్నికల ఇంచార్జి మాల్ రెడ్డి రాంరెడ్డి, ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా వివిధ మసీదుల వద్ద ముస్లిం సోదరులను అలింగణం చేసుకొని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అభ్యర్థించారు. మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, మున్సిపాలిటీలోని 22 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలను కోరారు. ఓటు వేసే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్, వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం : కొండ ప్రశాంత్ రెడ్డి





**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రతివాడులో నిలబడ్డ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిపించుకొని దేవరకద్ర గడ్డమీద బీజేపీ జెండా ఎగరవేస్తామని దేవరకద్ర బిజెపి నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్టేషన్, కురువ గిరి, మినిగోని పల్లి, గోపులాపూర్ వార్డు ల్లో జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి కొండ ప్రశాంత్ రెడ్డి గ్రామపంచాయతీ మరియు మున్సిపాలిటీలకు వచ్చేవి కేంద్ర ప్రభుత్వం నిధులే అని తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురి చేస్తున్నారని దయచేసి ఎవరు వారి ప్రలోభాలకు లొంగవద్దని ప్రజలకు తెలియజేశారు. దేవరకద్ర ఎన్నికల ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి ఉపాధ్యక్షుడు శివశంకర్, దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు,బిజెపి ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, మునిగినిపల్లి కౌన్సిలర్ అభ్యర్థి శ్రీశైలం. కౌన్సిలర్ అభ్యర్థులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి - నర్సింహులు గౌడ్

- రెండవ వార్డుల కళాకారులతో ఓటర్లలో ఉత్సవం
- 2 వర్డు ర్యాలిలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహ, రఘుపతి రెడ్డి





**మద్దూరు సూర్య న్యూస్ :** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 2 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింలు గౌడ్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ పెద్దలు మోనాపూర్ నర్సింహ మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి కే తిరుపతి రెడ్డి లతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లడుతూ మద్దూరు మున్సిపాల్టీ లో 16 వార్డులకు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ సందర్భంగా కుడుగుంట నర్సింలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీ లో నేను 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానన్నారు.

## 15వ వార్డు బిఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్‌లో చేరికలు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 15వ వార్డు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టీపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, ఎన్నికల ఇంచార్జి మాల్ రెడ్డి రాంరెడ్డి సమక్షంలో 15వ వార్డు బిఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, భూపతిరెడ్డి, జమ్ముల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## 15వార్డు అభివృద్దే ధేయ్యంగా పనిచేస్తా కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించండి

### - బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కలఫ్ దినేష్







**నారాయణపేటజిల్లా ప్రతినిధిసూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ మాజీమంత్రి చర్లకొల్లాలక్ష్మరెడ్డి మద్దూరు మున్సిపాల్టీలో శుక్రవారం సాయంత్రం చైర్మన్ అభ్యర్థి అండగా ఎన్నికల ప్రచరం నిర్వహించారు ఈసందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి 2 ఏండ్ల పాలనలో సొంత నియోజక వర్గాన్నికి చేసింది ఏమి ఎదన్నారు మద్దూరు ఎటు చూసినా రోడ్లు డ్రైనేజీ రోడ్ల మీద ఏరులై పారుతుందన్నారు అంతే కాకుండా రైతలకు మొన్న కొనుగోలు చేసిన వడ్లకు బోనస్ డబ్బులు కూడా సగం మందికి వేయలేదన్నారు రైతు బందుకు రాం రాం చెప్పిన ఘనత సిఎం రేవంత్ కు చెలిందన్నారు హామీలు తప్ప ఆచరణ శూన్యం అన్నారు ఏది ఏమైనా మన మున్సిపల్ అభ్యర్థి దినేష్‌ను అత్యధిక మెజర్టి తో గెలిపించలాన్నారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థి దినేష్ ఈ సందర్భంగ 15 వర్డు అభ్యర్థి దినేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీ ఏ గల్లీలో చూసిన రెండు ఏండ్లు గడిచిన ఒక్క సీసీ రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు బిఆర్ఎస్ హయంలో వేసిన రోడ్లు తప్ప ఇప్పుడు కంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారుఅంతేకాకుండా రైతులకు కేసి ఆర్ ప్రతి ఆరు నెలలకోసారి రైతు బందు వేషిన ఘనత బి ఆర్ ఎస్ దే అన్నారు ఇంతవరకు మహిళలు కనీసం భర్తలు చనిపోయినావరికి ఇంతవరకు విడో పెన్షన్ ఇవ్వలేదన్నారు రైతులు సన్న వడ్లు వేసుకొని ప్రభుత్వాన్ని అమ్మిన ఇంత వరకు జిల్లాలో 11 కోట్లు పెండింగ్ లో పెట్టి, సగం మంది రైతులకు బోనస్ ఇవ్వలేదన్నారు పెన్షలు 4 వెలు అని చెప్పి అది లేదన్నారు మహా లక్ష్మి కళ్యాణ లక్ష్మి ఏమైంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం జుట హామీలు తప్ప చేసిందేమీలేదన్నారు ఇప్పటికైనా సంవత్సరం కావస్తున్న రైతు బందు వేయలేదన్నారు ప్రజలు ఇప్పు డైన గమనించిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలన్నారు బిఆర్ఎస్‌పార్టీ పెద్దలు పట్నం నరేందర్ రెడ్డి సహకారంతో 15 వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ నరేందర్ అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ అభివృద్ధి బి ఆర్ ఎస్‌తో సాధ్యమన్నారు కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలు వినకుండా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు ఇప్పుడు మీరు కాంగ్రెస్‌న మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం బి ఆర్ ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ఇచ్చిన కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు మద్దూరు మున్సిపాలిటీ లో నిటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. పట్నం అండతో మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవల సినదిగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అభ్యర్థి మద్దతు దారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

### - ప్రచారం జోరు పెంచిన ఏడవవార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నవీద్ పాషా





**మక్తల్ సూర్య న్యూస్ :** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే ఏడవ వార్డును అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీద్ పాషా అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏడవ వార్డులో విస్తృతంగా మద్దతు దారులతో కలిసి ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నవీద్ పాషా మాట్లాడుతూ మక్తల్ మున్సిపల్ ఏడవ వార్డు బిఆర్ఎస్ పార్టీ పెద్దలు నా మీద నమ్మకంతో బి పార్మ్ ఇచ్చిందుకు నమ్మకంతో పార్టి పెద్దల సహకారంతో ఏడవ వార్డు ప్రజలు నాకు సహకరించి భారీ మెజార్టితో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తో సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అన్ని అబద్ధాలు అని వారి మాటలు నమ్మి మోసపోవద్దని.నన్ను గెలిపిస్తే వార్డు పరిధిలో పూర్తి స్థాయి అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని నవీద్ పాషా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో ఏడవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నవీద్ పాషా అన్నారు .అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుబేర్ పాషా, అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల గండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను భారీ ఎత్తున నిర్వహించాలి : సమీక్ష సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ







**పదర. సూర్యన్యూస్.** మండల పరిధిలోని రాయల గండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర బ్రహ్మోత్సవాలను భారీ ఎత్తున నిర్వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. శుక్రవారం నాడు నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 25 వరకు జరిగే జాతర బ్రహ్మోత్సవాలు భారీ ఎత్తున జరిగే విధంగా అవసరమైన చేయాలని ఆయన అధికారులకు సూచించారు. స్వామివారి కళ్యాణోత్సవానికి కులమతాల కతీతంగా వచ్చే విధంగా వచ్చిన భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. జాతర బ్రహ్మోత్సవాలు దేవస్థానం కమిటీ అధికారులు సమన్వయంతో ప్రజలకు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను ఆకస్మిల్లా తనిఖీ చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐమాక్స్ లై ట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నాయక్ తాండ సర్పంచ్ పదర సర్పంచ్ రాయ ఎల్లమ్మ. జ్యోతి నాయక్ తాండ సర్పంచు కృష్ణవేణ. పదర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్. అమ్రాబాద్ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్. నాయకులు మల్లికార్జున్ . ఆనంద్. మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు కలుముల బాలస్వామి. అనిల్. లింగం. రేనయ్య. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు. కేజీబీవీ ఎస్ ఓ ఉమాదేవి. పదర ఎంపీఈఓ హనుమంత నాయక్ ట్రాన్స్ ఏ ఈ ఆంజనేయులు. అన్ని శాఖల అధికారులు. పదర. అమ్రాబాద్ మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శనివారం
7 ఫిబ్రవరి 2026

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - 15వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్.** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కుడుముల అస్మిత, చంద్రకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు, గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను మీ బిడ్డగా ఆశీర్వదించాలని కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి ఓటర్లను కోరుతున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మరెన్నో నిధులు ఇచ్చి అభివృద్ధికి బాటలు వేస్తానాని ప్రజలకు వివరిస్తూ ప్రచారం హోరెత్తిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధికి బాటలు వేస్తా

### - 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కడారి పద్మ, తిరుపతయ్య యాదవ్



**కల్వకుర్తి సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధికి బాటలు వేస్తానని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కడారి పద్మ తిరుపతియ్య యాదవ్ ఓటర్లను కోరారు. ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు చెబుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కడారి పద్మ తిరుపతయ్య యాదవ్ ఓటర్లను వేడుకున్నారు.

## కౌన్సిలర్‌గా గెలిపించండి అభివృద్ధి చేస్తా.

### 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రామావత్ లాలు నాయక్



**కల్వకుర్తి సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో 3వ వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రామావత్ లాలు నాయక్ తెలిపారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ ఓటు వేసి గెలిపించాలని లాలు నాయక్ అభ్యర్థిస్తున్నారు. అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరుతున్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించాలని ఓటర్లను వేడుకుంటున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రజలు ఆలోచించి ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని రామావత్ లాలు నాయక్ ఓటర్లను కోరారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ సోపిని గెలిపించండి
### - మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో గడపగడపకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు మున్సిపాలిటీ అభివృద్ధికి మలుపు అని ప్రజలకు వివరిస్తూ ప్రచారం హోరెత్తించారు, సిసి రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు గల్లి గల్లికి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ప్రజలకు వివరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు, కౌన్సిలర్ అభ్యర్థి మమ్మద్ సోఫీ ప్రజల చేరువలో ఉంటారని తెలిపారు, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మరెన్నో నిధులు తెచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేస్తామని వివరించారు, ప్రచారంలో అడుగడుగున కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు, ఈనెల 11న నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీ, రెహానా బేగం, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

### - 9వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బోగే మల్లేశ్వరి



**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయి అని మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తేనే అనుకున్న అభివృద్ధి సాధ్యమౌతుందని 9వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బోగే మల్లేశ్వరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం క్రిష్టియన్‌పల్లి, అయోధ్యనగర్, ఆదర్శ కాలని వార్డులలో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను కార్పోరేటర్‌గా గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. తాను గెలుస్తే డివిజన్‌లో నెలకొన్న సమస్యలు ఒక్కక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా



అండర్ గ్రౌండ్ డైనేజ్ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, విధి దీపాల ఏర్పాటు, సామాజిక పెన్షన్ల మంజీరిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. అదేవిధంగా గతంలో ఆదర్శకాలనిలో ఇల్లు కూల్చివేయబడ్డ బాదితుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

## 38వ వార్డులో కమలం హవా

### - ప్రచారంలో దూసుకెళ్తున్న యాదయ్య



**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల పోలింగ్ తేది సమీపిస్తున్న తరుణంలో అన్ని రాజకీయ పక్షాలు తన ప్రచారాన్ని విస్తృతం చేశాయి. పట్టణంలోని 38వ డివిజన్‌లో బిజెపి



తరపున పోటీచేస్తున్న అభ్యర్థి యాదయ్య ప్రచారంలో దూసుకెళ్తున్నారు. యువకులను, మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నందున ఇక్కడ కమలం హవా కన్పిస్తుంది. సింహగిరి కాలని, కొత్తగంజ్, కొత్తచెరువు రోడ్ తదితర ప్రాంతాలలో యాదయ్య ప్రచారం నిర్వహిస్తు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తు ఓట్లు అడుగుతున్నారు. మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ సహకారంతో తన డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రజలకు వాగ్దానం చేస్తున్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

### - 33వ డివిజన్ బిఆర్‌యస్ అభ్యర్థి జ్యోతి శివరాజ్



**మహబూబ్‌నగర్, సూర్యబ్యూరో:** మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న తాను అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని 33వ డివిజన్ బిఆర్‌యస్ అభ్యర్థి జ్యోతి శివరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె వీరన్నపేట వార్డులో ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిశారు. తాను గెలిస్తే వార్డుని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ





ఇచ్చారు. పట్టణ బిఆర్‌యస్ అధ్యక్షుడిగా, కో-అప్షన్ సభ్యుడిగా పనిచేసిన తన భర్త మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో వార్డులో అత్యధిక సంఖ్యలో 660 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయించడంతో పాటు, 750 పించన్లు మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజల అభివృద్ధి తన ధ్యేయం అన్నారు. అదేవిధంగా పురాతన పెద్ద శివాలయానికి సిసి రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జ్యోతి హామీ ఇచ్చారు. ముఖ్యంగా చక్కనిరాయి ప్రాంతంలో ప్రత్యేకంగా డబుల్‌బెడ్రూం ఇళ్ళ కాలని బిఆర్‌యస్ హయాంలో ఏర్పాటుచేశారు అని గుర్తుచేస్తూ ఆ కాలనిలో దాదాపు 95 శాతం మంది పేద ప్రజలే నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈసారి మళ్ళి కార్పోరేటర్‌గా గెలిస్తే పెండింగ్ సమస్యలను అన్నింటిని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తన వార్డు పరిధిలో బైపాస్ రావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.

## అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా.

### - 10వ వార్డు బీజేపీ అభ్యర్థి రాఘవేందర్ గౌడ్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో అవకాశమిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 10వ వార్డు బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నీరుకంటి రాఘవేందర్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి గడపగడపకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రతిరోజు వార్డులోని ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి తనను బారి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందంటూ ప్రచారం హోరోత్తించారు, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తున్నారు. ఈనెల 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని నీరుకంటి రాఘవేందర్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు.

## ఇంటింటి ప్రచారంలో భానునాయక్

### - వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### - నాయకులు,మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం





**కోస్గి సూర్య న్యూస్ :** కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాను నాయక్ ప్రచారంలో ముందున్నారు. శుక్రవారం సంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తకు అవకాశం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నాయకులతో కలిసి 4వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.సంపల్లి వార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతిరెడ్డిల సహకారంతో కోస్గి మున్సిపాలిటీలో అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ఈసందర్భంగా సంపల్లి గ్రామ నాయకులు, ప్రజలు, మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న తాటి గణేష్ ప్రచారం

### - అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి

### - నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

### - 36వ డివిజన్ టిఆర్‌యస్ అభ్యర్థి తాటి గణేష్





**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్ మరోసారి ఎన్నికల బరిలో దిగారు. టిఆర్‌యస్ పార్టీ తరపున ఆయన తన 36వ వార్డు మోనప్పగుట్ట, కలెక్టర్ బంగ్ల ప్రాంతాలల్లో నిర్వహిస్తున్న ప్రచారం ఆకట్టుకుంది. అందరిని సమీకరించి ఎన్నికల ప్రచారం నిర్వహించి టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వైస్ చైర్మన్‌గా తాను వార్డుకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తున్నారు. 36వ వార్డు కార్పొరేటర్‌గా గెలిస్తే నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. మరోక్కసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. వార్డు ప్రజలు అన్ని విధాల ఆలోచించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- గతంలో నా పనితీరే నేటి గెలుపుకు మార్గం**
**- కేసరి సముద్రం ఎండబెట్ల మధ్య బ్రిడ్జి పనులు త్వరలోనే పూర్తి**
**- 12వ వార్డు ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి బి.లక్ష్మీ తిరుమల్ యాదవ్ భరోసా**

**నాగర్‌కర్నూల్,రూరల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కాంగ్రెస్ అభ్యర్థి బి.లక్ష్మీ తిరుమల్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలపై నమ్మకం, ప్రజలఆశీర్వాదంతో మరోసారి అవకాశం కల్పిస్తే 12వ వార్డులో మౌలిక వసతులు, సంక్షేమం, పరిశుభ్రత, రహదారులు, డ్రైనేజీలు అన్నింటినీ సమగ్రంగాఅభివృద్ధిచేస్తాననిఆమెహామీ ఇచ్చారు.













***గత పాలనలో అభివృద్ధి - నేటి విశ్వాసానికి ఆధారం***

గతంలో తన పదవీకాలంలో ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు బి.లక్ష్మీ తిరుమల్ యాదవ్ గుర్తు చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని తెలిపారు. వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని, సంవత్సరాలుగా దుర్భర స్థితిలో ఉన్న రహదారులను అభివృద్ధి చేశామని చెప్పారు. అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా వారికి నిత్యావసర సరుకుల భద్రత కల్పించామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ గృహ పథకం కింద అనేక నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని ఆమె అన్నారు

***మిగిలిన సమస్యలపై ప్రత్యేక దృష్టి***

12వ వార్డులో ఇంకా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మురుగు కాలువలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని ఆమె అంగీకరించారు. గెలిచిన వెంటనే వీటిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి దశలవారీగా అన్ని పనులను పూర్తిచేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతి వీధిలో సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి వర్షాకాలంలో నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, చెత్త సేకరణ, మురుగు కాలువల శుభ్రత, దోమల నివారణ చర్యలు క్రమం తప్పకుండా చేపడతానని తెలిపారు. తాగునీటి సమస్యలు లేకుండా సరఫరా వ్యవస్థను మెరుగుపరుస్తానని, ప్రతి వీధిలో వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

***మహిళలు - యువత - వృద్ధుల సంక్షేమమే ప్రాధాన్యం***

మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమమే తన పాలనలో ప్రధాన లక్ష్యమని బి.లక్ష్మీ తిరుమల్ యాదవ్ తెలిపారు. మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తానని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలు అందేలా చేయడం తన బాధ్యతగా భావిస్తానని తెలిపారు. వృద్ధులకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

***కేసరి సముద్రం వద్ద బ్రిడ్జి - ప్రాంత అభివృద్ధికి కీలకం***

నాగర్‌కర్నూల్ నుంచి ఎండవేట్లకు వెళ్లే ప్రధాన రహదారిలో కేసరి సముద్రం నుంచి అలుగు వచ్చిన సమయంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్న సమస్యను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమస్య వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర సేవలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా యని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఎమ్మెల్యే డా. రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సహకారంతో అక్కడ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులుతీసుకురావడం జరిగిందనిచెప్పారు. ఎన్నికలప్రక్రియ పూర్తయిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఇది ఈ ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

***ప్రజలే నా బలం -- ప్రజలే నా ప్రేరణ***

ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా కొనసాగుతానని బి.లక్ష్మీ తిరుమల్ యాదవ్ తెలిపారు. మాటలకన్నా పనితోనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనతో 12వ వార్డును ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. 12వ వార్డు సమగ్ర అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కుటీర పరిశ్రమలతో యువతకు ఉపాధి

### - బిఆర్‌యస్ పథకాలే తన గెలుపునకు నాంది

### - 38వ డివిజన్ బిఆర్‌యస్ అభ్యర్థి జిన్గరాల సాయిలు



**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 38వ డివిజన్ అయిన న్యూగంజ్, సంజీవనగర్, సింహగిరి, కొత్తచెరువు రోడ్ ప్రాంతాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటానని ఆ డివిజన్ నుండి బిఆర్‌యస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జిన్గరాల సాయిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తాను గెలిస్తే డివిజన్ పరిధిలో చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కులమతాలకు అతీతంగా డివిజన్ అభివృద్ధి పాటుపడుతానని అన్నారు. గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తన విజయానికి నాంది అని ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు.

## ఉన్నత విద్యవంతుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

### - 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగులపల్లి నరేందర్



**కోస్గి సూర్య న్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 8 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగులపల్లి నరేందర్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ వార్డు లో మద్దతు దారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన కోస్గి మున్సిపాల్టీ లో నేను 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కోస్గి మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కృషితో ఇప్పటికే అండర్ డ్రైనేజీ నిర్మాణం, సీసీరోడ్ల మిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు . ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో 8 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభ్యర్థి మద్దతు దారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న... ఆదర్శ గ్రామంగా బిజ్వారం

## - ఎమ్మెల్యే సహకారంతో రోడ్లు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి





**మల్దకల్ సూర్య న్యూస్:** ఇప్పటికీ సరైన రోడ్డు సౌకర్యాన్ని ఎరుగని బిజ్వారం గ్రామం అభివృద్ధి వైపు దూసుకోపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వివరాల్లోకి వెళితే జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం నుండి మేకల సోంపల్లి, గద్వాల మండలం, కాకులారం, బురెడ్డిపల్లి గ్రామాల శివారు వరకు మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి గత సంవత్సరాల నుంచి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని బిజ్వారం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారాలతో సర్పంచ్ వై. శైలజ,శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీటి రోడ్లకు ఎర్రమట్టితో గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టారు. రోడ్డు వల్ల ప్రజలు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతుండడంతో గ్రామస్తుల ఐకమత్యంతో తత్కాలికంగా మరమ్మతు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. అనంతరం బిజ్వారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వారు తెలిపారు.

# 15వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి 'బేబీ' విస్తృత ప్రచారం



**ఐజ సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల వేళ అయిజ పట్టణంలో ప్రచార పర్వం ఊపందుకుంది. 15వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న బేబీ శనివారం తన వార్డులో ఘనంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. వార్డులోని ప్రతిఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలన్న తపనతోనే తాను ఎన్నికల బరిలో నిలిచానని, వార్డు పెద్దల మరియు బీఆర్ఎస్ నాయకుల సహకారంతో కచ్చి తంగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, ప్రజలకు ఇచ్చిన మాటను కచ్చితంగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కెసిఆర్‌హయాంలో జరిగినఅభివృద్ధిని, రైతుసంక్షేమ పాలనను గుర్తు చేస్తూ, మననిధులు మన వార్డు అభివృద్ధికి వెచ్చించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రచారంలో ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఇంటింటికి వెళ్లిన అభ్యర్థికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

# వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో కారు జోరు



**రాజోలి సూర్య న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి ద్యేయంగా గతంలో వారు చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ బి ఆర్ ఎస్ అభ్యర్థి మాణిక్యం భార్గవ్ యాదవ్ ప్రచారంలో దూసుకెళ్తున్నాడు అభ్యర్థికి మద్దతుగా బిఆర్ఎస్ ఎంఎల్ఏ విజయుడు అభ్యర్తి తరపున ప్రచారం నిర్వహించాడు మరోవైపు నిండు గర్భిణి అయిన భార్గవ్ సతీమణి కూడా కారు గుర్తుకు ఓటేసి తన భర్తను గెలిపిం చమని ప్రజలను అభ్యర్థించారు ప్రజలు భార్గవ్ యాదవ్ ను గెలిపిస్తామని ఉత్సాహం చూపిస్తున్నారు అని ఆమె తన సంతోషం వ్యక్తం చేశారు.

# 17వ వార్డు అభ్యర్థి డీ.నారాయణను గెలిపించండి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :వనపర్తి పట్టణం 17వ వార్డు బీజేపీ అభ్యర్థి. దుపల్లి నిర్మల- నారాయణను గెలిపించాలని వార్డులో జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భం బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వార్డులో ఓటర్లను అభ్యర్థించారు.

# అభివృద్ధిని ప్రజలకు తెలియజేయండి : మంత్రి



**సూర్య న్యూస్/ ఆత్మకూరు:** అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.అభివృద్ధి కోసం ఓటు వేయాలని, అందుకోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.ఆత్మకూరు అభివృద్ధి కోసం పాటుపడుతున్న వారికి ధన్యవాదములు తెలిపారు.అభివృద్ధి పథంలో ముందుకు పోయే ఆత్మకూర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే కాంక్షతో ఉండాలి అని అన్నారు. ఆత్మకూర్ స్థాయిని చరిత్రలో చిరస్థాయిగా నిలబెట్టుకుంటామని, ఆత్మకూర్ బిడ్డలు బానిసలు కాదు..ఆత్మగౌరవంతో బతుకుతారనే మార్పుకు వేయాల్సిన ఓటు ఇదీ అని తెలిపారు.ఆత్మకూర్‌ను విచ్ఛిన్నం చేయాలనే శక్తుల చెంప చెల్లుమనేలా బుద్ధిచెప్పాలి అని తెలిపారు.ఆత్మకూర్ భవిష్యత్ ను చీకటిలోకి నెట్టివేసి, మీ పిల్లల భవిష్యత్ ను ఆగం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆత్మకూర్‌లో గెలువకుంటే ఆగంమయితది అని జోష్యం చెప్పారు.ఆత్మకూర్ లో పుట్టిన బిడ్డగా ఆత్మకూర్ అభివృద్ధి కోసం ఓటు వేయండి అని కోరారు. ఆత్మకూర్ అభివృద్ధి కోసం ప్రమాణం చేసి ఓటు వేయండి అని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆత్మకూర్‌ను ఆడుకున్నరు, ఆత్మకూర్ అస్థిత్వం లేకుండా చేశారు అని ఆరోపించారు. ఆత్మకూర్ బిడ్డలుగా మీకు సమయం వచ్చింది. ఆత్మకూర్ అభివృద్ధి కోసం ఓటు వేయండనీ కోరారు. ఆత్మకూర్‌ను రెవెన్యూ చేసే బాధ్యత నేను తీసుకుంటా అని అన్నారు. ఓటు అడగటం ఒక కళ. ఓటు వేయించుకోవడం ఒక కళ. ఓటు వేసే వ్యక్తికి నమమ్మకం కలిగేలా మన ప్రచారం ఉండాలి. ఓటరును నమ్మించినప్పుడే ఓటు మనకు వేస్తారని..ఓటరును నమ్మించేవారు లీడర్ కాదని, కాంగ్రెస్ కార్యకర్తకు మాత్రమే అదీ సాధ్యమవుతుంది. ఓటరును నమ్మించి లీడర్ చేయడంలో కార్యకర్త ముందుంటాడు. ఆ ఓటు వేయించిన తర్వాత లీడర్లు అయితారు. కార్యకర్తలను మరిచిపోతారు. అందుకే ఏ కార్యకర్త వచ్చి పని అడిగిన క్షణాల్లో చేసి పెడుతున్నాను. ఎంతమందికి విశ్వాసం కల్పించి ఓటు వేయించాడో కార్యకర్తకు మాత్రమే తెలుస్తోంది. కార్యకర్త మనం కోసం మిగతా పార్టీలతో కొట్లాడితే మనం మాత్రం కాలర్ ఎగిరేసుకోని ఫ్యాన్ కింద కూర్చుంటాం. కుక్క ఎద్దుల బండి కింద ఉండి ఈ బండిని నేనే మోసే అంత పెద్దవాన్ని అయిన అని అనుకుంటుంది. ఎద్దుల బండి కింద ఉండే కుక్క వంటివాడు లీడర్ అయితే..ఎద్దుల బండి కార్యకర్త అని గ్రహించాలి. నేను ఏనాడూ లీడర్‌గా కాకుండా కార్యకర్తగానే వ్యవహరించాను. నేను మంత్రి అయినా, నేను మంత్రికావడానికి పనిచేసిన కార్యకర్తలే నాకు ముఖ్యం. నేను మీ కోసం పనిచేసేవాడిని అని అన్నారు.మక్తల్, ఆత్మకూర్ మున్సిపాలిటీలను భానుచందర్ రెడ్డి గెలిపిస్తే, అమరచింతలో గెలువడం ఖాయమని నేను మాట ఇస్తున్నాను. ఒక లక్ష్యం పెట్టుకుంటే మనం గెలిచేవరకు పనిచేయాలి అని తెలిపారు. మీరు ఏ మాత్రం అలసత్వం చేసిన ఆత్మకూరుకు ద్రోహిగా మిగిలిపోతారు. రూ.400 కోట్లు తెచ్చి ఆత్మకూరు రూపురేఖలు మార్చినప్పుడు నేను మళ్లీ ఓటు అడుగుతా అని తెలిపారు. ఆత్మకూరుకు అన్నిరకాల రవాణా సౌకర్యాలు ఉన్నాయి కనుక ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ చేయమని ప్రతి యువకుడు అడగవచ్చు. నేను మంత్రిగా కాకుండా ఓటేసిన దేవుళ్లకు సేవ చేయడానికి ఉన్నాను.నాకు, నా ఓటరుకు మధ్య గ్యాప్ ఉండొద్దని పనిచేస్తున్నా అని అన్నారు. నా జీవితం, నా జీవన విధానం అంతా పేదవాడి దగ్గరే ఉండాలని తాపత్రయపడ్డా. అట్లనే ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే అయి, మంత్రి అయిన మీరు భిక్షమాత్రమేనని నేను విశ్వసిస్తున్నాను అని అన్నారు. కార్యకర్త ఉంటేనే పార్టీ, పార్టీ అధికారంలో ఉంటేనే మనకు భవిష్యత్ ముఖ్యం అని తెలిపారు.పార్టీకి నష్టం జరిగేలా వ్యవహరిస్తే సహించేది లేదు అని అన్నారు.ఓటు అడిగే బలాన్ని మనం పెంచుకోవాలి అని సూచించారు.ఆత్మకూరుకు బ్రిడ్జి మంజూరు అయ్యిందనే విషయాన్ని ప్రజలకు చెప్పాలి అని సూచించారు.ఆత్మకూరులో జరిగిన అభివృద్ధి గురించి ప్రతి గడపకు వెళ్లి చెప్పండనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ రహమతుల్లా నల్గొండ శ్రీనివాసులు, మొగిలి గంగాధర్ గౌడ్, వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ,ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్న సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి కార్యదర్శి ఎస్ ఏ సంపత్ కుమార్‌కి ఘనస్వాగతం



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ .ఏ. సంపత్ కుమార్ ఎన్నికలో బరిలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ...! అలంపూర్ మున్సిపాలిటీ లో ప్రధాన సమస్య నివాస స్థలాలు (ప్లాట్ల) సమస్య మరియు దేవాలయాన్ని ఆనుకుని ఉన్న ఇండ్లు ఈ రెండు సమస్యలకు పరిష్కారం చేయడానికి నేను ఈరోజు మీ ముందుకు వచ్చానని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఇండ్లు రేషన్ కార్డులు జాబులు ఇవ్వలేదు కనుకనే గద్దెదిగిందని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఉచిత కరెంటు బిల్లులు వస్తున్నాయని కనుక ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో పాటు ఈ నియోజకవర్గాన్ని ఈ తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ కుటుంబ పాలన లో తెలంగాణను నాశనం చేశారని ప్రజల బతుకుని ఆగం చేశారని సంపత్ కుమార్ కుమార్ మండిపడ్డారు. మార్చి 31 తర్వాత ఇంకా తదితర అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించ బోతున్నారని పేదల ప్రభుత్వం ప్రజాపాలన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకుపోతా ఉంది అని అన్నారు. అధికారంలో పైన కాంగ్రెస్ పార్టీ ఉంది కనుక ఏ అభివృద్ధిపై జరగాలన్న పైన రేవంత్ రెడ్డి సంతకం పెడితేనే జరుగుతుంది కనుక మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆభ్యర్థులు మీ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మీ మీ సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కార దిశగా కృషి చేస్తారని అన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అలంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కైవసం కాగానే అభివృద్ధికి శ్రీకారం చుడతానని అలంపూర్ మున్సిపాలిటీలో ప్లాట్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారందరికీ సమస్యను తీర్చి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని సంపత్ కుమార్ తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కటంటే ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేదు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే అలంపూర్ మున్సిపాలిటీకి 125 ఇళ్ళను ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి నాయకత్వం లోనే సాధ్యమైందని మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి చైర్మన్ పీఠంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కూర్చోబెట్టినట్లయితే ఇంకా 150 పైగానే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని సంపత్ కుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# గద్వాల పట్టణాభివృద్ధి బిజెపికే సాధ్యం : 26వ వార్డు బిజెపి అభ్యర్థి టి.కృష్ణవేణి



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల పట్టణం లో అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి అన్నారు . గురువారం గద్వాల పట్టణంలోని 26వ వార్డులో బిజెపి అభ్యర్థి టి.కృష్ణవేణి రామాంజనేయులు తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ సహాయ సహకారాలతో గద్వాల పట్టణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం, యువ మహిళలకు స్కూటీలు, మహిళలకు 2500రూపాయలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే చేసి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, బిజెపి నాయకులు సందీప్ గౌడ్ ,స్పందన్, తరుణ్, ప్రదీప్,విజయ్ వార్డు నాయకులు తదితరులు ఉన్నారు.

# సంపత్ అన్న అడుగు జాడల్లోనే మాకు అభివృద్ధి అంటూ కదం తొక్కిన కాంగ్రెస్ సైన్యం



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్. ఏ.సంపత్ కుమార్ వడ్డేపల్లి మున్సిపాలిటీలోని మసీదు వద్ద ఆ ప్రాంతానికి చెందిన ముస్లిం సోదర సోదరీమణులందరిలతో ముచ్చటించి వారి ప్రాంత సమస్యలను తెలుసుకొని ఎన్నికలు ముగిసిన వెంటనే అన్నింటిని ఈ ప్రజా ప్రభుత్వంతో రేవంత్ అన్ననాయకత్వంతో పరిష్కరిస్తానని వారికి సంపత్‌కుమార్ హామీఇవ్వడం జరిగింది. ఎన్నికల ప్రచారం జరుగుతున్నప్పుడు ప్రజలు సంపత్ కుమార్ కి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లుగా మమ్మల్ని పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు పెళ్లయి పది సంవత్సరాలు అయినా రేషన్ కార్డు రాలేదని, ఈ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణము ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంది కనుక ఈసారి మా పవిత్రమైన విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తామని మనస్ఫూర్తిగా చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాణిక్యం రవి కుమార్, మాణిక్యం లలితమ్మ, పోటీ చేస్తున్న అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువతి యువకులు మహిళలు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్షనర్ల బాధలు పట్టించుకోకపోవడం దుర్మార్గం
### - టాప్ర జిల్లా అధ్యక్షులు కే కే. రాందాస్



**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచనల సమస్యలు వట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గమని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) జిల్లా కమిటీ సమావేశంలో టాప్రా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే. రామదాస్, ఎన్ కిష్టయ్య మాట్లాడారు. పెండింగ్ డిఏలు, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు,జిపిఎఫ్, పిఆర్సి సమస్యలపై జిల్లా స్థాయి ఆందోళనతో పాటు జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ధర్నా, నిరసన, మౌనదీక్షలు చేసిన స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా 40 మంది పైగా రిటైర్డ్ ఉద్యోగులు ఆత్మహత్యలు, అనారోగ్య కారణాలతో మరణించాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పోరాటం తీవ్రం చేస్తామని హెచ్చరించారు. 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని తెలిపారు. సమావేశంలో నాయకులు కృష్ణయ్య,రాములు, మృత్యుంజయ రాజు, కిష్టారెడ్డి, నరసింహ, మహమ్మద్ గౌస్, నగేష్, వీరమ్మ, శ్రీనివాసులు, జగదీశ్వరాచారి, రవిపాల్, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.



**దేవరకద్ర సూర్య న్యూస్ :** అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఏడో వాడు టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి రాధాకృష్ణ అన్నారు 7వ వార్డులో ముమ్మరంగా ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రచారం కొనసాగిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సేవా భావంతో యువకుడిగా ముందుకొచ్చా.. ఆశీర్వదించండి
### - 20వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి ఇమ్మడి పురుషోత్తం



**పాలమూరు సూర్య న్యూస్:** సేవా భావం కలిగిన యువకుడిగా 20 వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చానని ఆశీర్వదించి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి ఇమ్మడి పురుషోత్తం ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం లక్ష్మీనగర్ కాలనీ, బృందావన్ కాలనీ, గోల్డెన్ పార్క్ కాలనీలో ఆయన తన అనుచరులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికారం హోదా లేకున్నా హైమాస్ లైట్లు వేయించానని గుర్తు చేశారు. డ్రైనేజీలు, మురుగునీటి కాలువలు, వీధిలైట్లు, పార్కులుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు శాయ శ సక్తుల కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. అమూల్యమైన ఓటును గ్యాస్ పొయ్యి గుర్తుకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆదరించి ఆశీర్వదిస్తే..... సేవకురాలుగా పని చేస్తా
### - 5 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి లలితా భానుచందర్



**పాలమూరు సూర్య న్యూస్:** ఒక్కసారి తనను ఆదరించి ఆశీర్వదిస్తే సేవకురాలిగా పని చేస్తానని ఎదిర 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లలితా భానుచందర్ అన్నారు. శు క్రవారం ఏదైనా గ్రామంలో మహిళలు, నాయకులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. డివిజన్ ప్రజలకు నిస్వార్థ సేవ చేయాలని, మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ముందుకు వచ్చానని, ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి సహకారంతో డబల్ బెడ్రూమ్ ఇల్లు, అర్హులకు పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. డివిజన్ ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## ఆదరించండి... అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా
### - రెండవ డివిజన్ బిజెపి అభ్యర్థి ఇమ్మడి రాఘవేందర్



**పాలమూరు సూర్య న్యూస్:** ఆదరించండి 2వ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిస్వార్థంగా పనిచేస్తానని బిజెపి అభ్యర్థి ఇమ్మడి రాఘవేందర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన రెండవ డివిజన్లో విస్తృతంగా ప్రచారం చేశారు. కార్పొరేటర్ గా తనను గెలిపిస్తే ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిని ఎంపీడీకే అరుణమ్మ సహకారంతో తక్షణమే నిర్మిస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు, ప్రజలకు భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు, సిసి రోడ్లు,వీధి దీపాలు, మంచినీటి వసతి కి బోర్లు వేయిస్తానన్నారు. ప్రతి రూపాయి డివిజన్ అభివృద్ధి కేటాయించేందుకు, ఇచ్చిన మాట కోసం కష్టపడి అభివృద్ధికి పాటుపడతానని, దోపిడీ లేని పాలన అందించేందుకు యువకుడిగా ముందుకు వచ్చానని విజ్ఞప్తి చేశారు. అమూల్యమైన ఓటును కమలం పువ్వు పైవేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## 19వ వార్డులో ముమ్మర ప్రచారం.
### బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి.
### బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎడ్మ రాధిక సత్యం.





**కల్వకుర్తి సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో 19 వార్డు లో బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి ఎడ్మ రాధిక సత్యం, బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ షాహిద్, నాయకులు, కార్యకర్తలతో కలిసి తో కలిసి ముమ్మరంగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ ప్రచారాన్ని హోరెత్తించారు, బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని ప్రజలకు వివరించారు, ఈనెల 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మహమ్మద్ షాహిద్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాని, కార్యకర్తలు, కాలనీ ప్రజలు, తదితరులు ఉన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
### నాకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
### మక్తల్ రెండవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మిస్కిన్ నాగరాజ్



**మక్తల్ సూర్య న్యూస్ :** అణగారిన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని మక్తల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిస్కిన్ నాగరాజు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రెండవ వార్డులో విస్తృతంగా కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ గౌడ్ తో కలిసి ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో రెండవ వార్డు ప్రజలు నాకు సహకరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమన్నారు స్థానిక ఎమ్మెల్యే మంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తి స్థాయి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు . ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని నాగరాజ్ విజ్ఞప్తి చేశారు.వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు .కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో రెండవ వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మిస్కిన్ నాగరాజు అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి ప్రధాన ధ్యేయం
### చైతన్య శ్రీనివాసులు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** వార్డు అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని ఆరో వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి చైతన్య శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రతి ఇంటిని తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇదివరకు నా భర్తకు గడ్డమీద శ్రీనివాసులు వార్డ్ మెంబర్ గా ఈ కాలనీకి సేవ చేసినట్లు, అదేవిధంగా మా కుటుంబ సభ్యులు కూడా ఈ వార్డు కు కౌన్సిలర్ గా సేవ చేశారని , ప్రస్తుతం మాకు అవకాశం ఇవ్వాలని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చైతన్య శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ రవి ,కమల్, మధు, కార్తీక్, జగదీష్ ,వడ్ల భరత్ ,సౌమిత్, ఇమ్రాన్, ఖాజా, కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జోరుగా దండు శ్రీను ప్రచారం



**సూర్య న్యూస్/ ఆత్మకూరు:** ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గురువారం ఐదో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దండు శ్రీనివాసులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవి నగరంలో ఇంటిట ప్రచారం కొనసాగించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని కావున మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు ఈర్లదిన్నె శ్రీనివాసులు ,రాజేశ్వర్ రెడ్డి, మణి వర్ధన్ రెడ్డి ,శ్రీనివాసరెడ్డి, వెంకట్ రెడ్డి ,బాల మన్యం ,దండు చిన్న, హమాలి రవి , టీ చెన్నయ్య, పాపారాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## శిరసనగండ్లలో మహిళా సంఘం భవనానికి భూమి పూజ
### సిరసనగండ్ల సర్పంచ్ కామెళ్ళ రామస్వామి



**చారకొండ, సూర్య న్యూస్:** శిరసనగండ్ల గ్రామ పంచాయతీ లో 10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు సర్పంచ్ కామెల్ల రామస్వామి ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. సందర్భంగా సర్పంచ్ కామల్ల రామస్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్య, మహిళా సంక్షేమం, పేదల గృహావసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ దివ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కడారి వెంకటయ్య ఏ.పీ.ఎం శ్రీనివాసులు గ్రామ మహిళ సమైక్య అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డ్ మెంబర్లు పగడాల వెంకటయ్య, గ్యార నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్కా...మీ ఓటు కమలం గుర్తుకే వేయాలి
### -బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి కుంకుమ బొట్టుతో వినూతన ప్రచారం



**పాలమూరు సూర్య న్యూస్:** అక్కా, చెల్లి.. మీ ఓటు కమలం గుర్తుపై వేసి గెలిపించాలని 22వ డివిజన్ బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి రాఘవరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం పద్మావతి కాలనీ, ధనలక్ష్మి కాలనీలో మహిళలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ నుదుటిపై కుంకుమ బొట్టు పెట్టి ఓటు వేయాలని కోరారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే సిసి రోడ్లు, మురుగు కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మంచినీటి సదుపాయం, పార్కులు అభివృద్ధి చేసి పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మక్తల్ నూతన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్ లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ. 34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. 5 బ్లాకుల్లో చేపట్టాల్సిన నిర్మాణ పనులు ప్రస్తుతం మూడు బ్లాకుల వరకే కొనసాగుతున్నాయని, మిగతా రెండు బ్లాకుల పనుల్లో వేగం పెంచాలన్నారు. మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు జరగాలని సూచించారు. ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్ ను ఆమె పరిశీలించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో ఇటీవలే మంత్రి వాకిటి శ్రీహరి భూమిపూజ చేసి ప్రారంభించిన రూ.200 కోట్ల వ్యయం గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులను తొందరగా ప్రారంభింప చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఎస్ఐడీసి ఈ ఈ వేణుగోపాల్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఏ.ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాక్ పార్లమెంట్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పి ఎం శ్రీ గాజులపేట ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంటును శుక్రవారం నిర్వహించారు. సమకాలీన అంశాలపై వివిధ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారపక్షంలో ఉన్నటువంటి సభ్యులు సమాధానాలు చెప్పడం ఆకట్టుకుంది.విద్యార్థులు ఏమాత్రం తడబడ కుండా సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గా అఖిల, ప్రధానమంత్రిగా భాను ప్రసాద్ గౌడ్, హోం శాఖ మంత్రిగా సి ఇందు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి మధిర శ్రీశైలం



**పెద్దమందడి సూర్య న్యూస్ :** వనపర్తి పెబ్బేరు మునిసిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం జిల్లా వికలాంగుల జాతీయ హక్కుల వేదిక అధ్యక్షుడు మధిర శ్రీశైలం ఓటర్లను కోరారు వనపర్తి శాసనసభ్యులు శ్రీ తోడి మేగారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేసి ఓట్లు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు ఆయా వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పూర్తి మెజార్టీ వచ్చేలా ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బంగారయ్య భాగ్యలక్ష్మి నరసింహ శ్యాం ప్రసాద్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో శ్రీశైలానికి బయలుదేరిన శివ స్వాములు



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్:** కౌకుంట్ల మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములు శుక్రవారం గురు స్వామి సీతన్న ఆధ్వర్యంలో శివ స్వాములు ఇరుముడి తలపై ధరించి కాలినడకన శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు గురు స్వామి సీతన్న మాట్లాడుతూ ప్రతి ఏటా శివమాలలు ధరించి స్వామి వారి పూజలు నిర్వహించి శ్రీశైలానికి పాదయాత్ర చేయడంతో కోరిన కోరికలు తీరుతాయని నమ్మకంతో నిత్యం పూజలు చేసి స్వామివారి సన్నిధికి చేరుకొని ఇరుముడిని శ్రీశైలం మల్లికార్జున స్వామి కి సమర్పిస్తామని గురు స్వామి తెలిపారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవడం వల్ల మానసిక ప్రశాంతత ఒత్తిడి నుండి విముక్తి సానుకూల దృక్పతం పొందుతాయని ఆయన తెలిపారు. శ్రీశైలానికి పాదయాత్ర తో బయలు దేరిన వారిలో అప్పంపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములు ఉన్నారు.

## శివనామస్మరణంతో మారు మోగిన కోయిలకొండ



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండలో శుక్రవారం నిర్వహించిన శివ స్వాముల పడి పూజ శివనామస్మరణతో మారు మోగింది. అంతకు ముందు గ్రామంలో భాజాపజయంత్రీల మధ్య భక్తి పాటలతో ఊరేగింపు తీశారు. అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు కుమ్మరి రాములు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల శివ స్వాములు,గ్రామ పెద్దలు ,మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్వ మండల తాహసిల్దార్‌గా ట్రైనీ కలెక్టర్



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల తాహసిల్దార్ గా ట్రైనీ కలెక్టర్ కే ప్రణయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టి, మండలంలోని పరిపాలన పనులను సమర్థంగా నిర్వహించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని, రెవెన్యూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని వెల్లడించారు. నర్వ మండలానికి తాసిల్దారుగా ఐదు వారాల పాటు అధికారికంగా విధులు స్వీకరించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి భూముల సర్వే విషయమై నేడు జంగం రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సభలో పాల్గొనడం జరుగుతుంది అని తెలిపారు. ఐదు వారాల వ్యవధిలో మండల పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది ట్రైనీ కలెక్టర్‌ను కలసి అభినందనలు తెలియజేశారు. మండల అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని, పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు.

## ఉత్సాహంగా 'ఫ్రైడే -డ్రైడే'కార్యక్రమం



**చిన్నంబావి సూర్య/ మేజర్ న్యూస్ :** చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం ఉదయం "ఫ్రైడే =డ్రై డే" కార్యక్రమంలో వర్కర్స్ ఉత్సాహంగా పాల్గొని విద్యార్థుల గదులు,హాస్టల్ దాని పరిసరాలన్నీ ఎక్కడ నీళ్ళు నిలువకుండా శుభ్రం చేశారు.అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి వర్కర్స్ ని అభినందించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ – త్వరలోనే మీకు ప్రేరణ తరగతులు ఉంటాయి.అందులో వివిధ విషయాలలో నిపుణులైన ఉపాధ్యాయులు అనేక మెలకువలు,ఇంకా మీకు తెలియని ఎన్నో విషయాలు అందరికి అర్థం అయ్యే సులభ శైలిలో బోధిస్తారు.ఇంకా మీకు ఎలాశీటి అనుమానాలున్న నివృత్తి చేసుకోవచ్చు.అందరు హాజరై ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.త్వరలోనే అల్ ఇన్ బుక్స్ కూడా ఇస్తాము.ఇందులో అన్ని సబ్జెక్ట్స్ ఒకే పుస్తకంలో ఉంటాయి.చదవడానికి వీలుగా ఉంటుంది.ప్రతి ఒక్కరు బాగా చదివి మంచి ర్యాంకులతో విజయం సాధించాలని కోరారు.ఈ కార్యక్రమశీలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,వర్కర్స్ నరేష,గోవిందు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ దొరికించిన పోలీసులకు బాధితుడి కృతజ్ఞతలు



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండలం లోని వేముల గ్రామానికి చెందిన వంశీ తన ఫోను పోయిందని మిడ్జిల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు నాయుడు టేక్ టీం ద్వారా జజు×= సహాయంతో గుర్తించి బాధితుడికి అందజేశారు. దొరకదు అనుకున్న సెల్ ఫోను దొరికించి ఇచ్చినందుకు పోలీసులకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. హెడ్ కానిస్టేబుల్ శివారెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్ పాల్గొన్నారు.

## శివాలయానికి 2వేలు విరాళం అందజేసిన వార్డ్ మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 6వ వార్డు మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి, సురేష్ ల్యాబ్ రూ 2వేలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా గుడి చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉంటాయని ఆ దేవుని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆది బసవేశ్వర శివ స్వాములు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదానం





**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీలో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో. జర్నలిస్ట్ సూర్యవంశం పరుశరాముడు ధర్మపత్ని జయమ్మ. రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం వందమంది శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు. వెంకటేష్. నరసింహ. మన్యం. మైసూరు. తరుణ్. శివ స్వాములు. భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయ తలుపులకు వెండి,ఇత్తడి తొడుగులు



**గద్వాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయంలో వెండి తొడుగు తలుపులతో అమ్మవారి గర్భాలయం మరింత వెలిగిపోతుంది. జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయాలకు దాతల సహకారంతో తలుపులకు వెండి, ఇత్తడి తో తయారు చేసిన తొడుగులను అలంకరించినట్లు దేవాలయం కార్యనిర్వాణాధికారి పురెందర్ కుమార్ తెలిపారు. శ్రీ జమ్ములమ్మ గర్భగుడి తలుపులకు వెండితో తయారుచేసిన తోడుగు, అమ్మవారి అంతరాలయం, శ్రీ పరుశురామ స్వామి దేవాలయ తలుపులకు ఇత్తడితో తయారుచేసిన తొడుగులను అమర్చినట్లు ఆయన తెలిపారు. వెండి, ఇత్తడి తలుపులతో శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

## అంగరంగ వైభవంగా మహా పడి పూజ



**రాజోలి సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో శ్రీ భ్రమరాంబిక అడివేశ్వర స్వామి దేవాలయం నందున ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర స్వామి వారి యొక్క మెట్ల పూజా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఉదయన్నె ఉరేగింపుగా బజనతో వెల్లి నదీ జలాలను తీసుకువచ్చి స్వామిని అభిషేకించి తరువాత మెట్ల పూజ నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమం లో శివ స్వాముల ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారం చేత భక్తి భజన సంకీర్తన కార్యక్రమం నిర్వహించబడింది మరియు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీరించి భోజనాలు చేసారు ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు మంజునాథ అడవి స్వామి బసవరాజు వినోద్ గురు స్వాములు సిద్ధ రమేష్ మద్దిలేటి రంగస్వామి మరియు రాజోలి మండల తాసిల్దార్ , ఉప సర్పంచ్ సంధ్యా శ్రీరామ్ రెడ్డి, పాల్గొన్నారు

## ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ

### నాణ్యమైన భోజనాన్ని అందించాలి భోజన రికార్డులను పరిశీలించిన ఎమ్మార్వో బి నరేందర్



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. భోజనానికి సంబంధించినటు వంటి పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ నర్సింలకు తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు.భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యత తో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను వారిని చదివించడం ద్వారా తెలుసుకున్నారు దేశ భవిష్యత్తు పిల్లలపైనే ఆధారపడి ఉంటుందని వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.విద్యార్థుల బోధన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలన్నారు. విద్యతో పాటు పిల్లలకు నైతిక విలువలను సామాజిక అవగాహన మరియు ఆత్మవిశ్వాసం పొందించాలన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు

### స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్



**మక్తల్ సూర్య న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ అన్నారు.వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో జనవరి 17, 18 తేదీలలో, వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ జోన్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్, జూనియర్ , సీనియర్ బాల బాలికలు ,మహిళలు, పురుషుల ఎంపికలో, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి షూటింగ్ బాల్ క్రీడలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొని, మంచి క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన సీనియర్ విభాగమున, బి .శ్రీజ మహబూబ్ నగర్ టి. అనూష, కే .శ్రీనిధి, తిలక్ సింగ్ నారాయణపేట టి. అవంతి వనపర్తి ఎస్. సువర్ణ గద్వాల్ జూనియర్ విభాగమున, ఏ .స్రవంతి నాగర్ కర్నూల్ జి. దివ్య వనపర్తి బి. స్వాతి మహబూబ్ నగర్, వీరందరూ ఈ నెల 7 నుండి 10 వరకు తిరుపతి లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. అలాగే సబ్ జూనియర్ విభాగమున, వి. మేఘన, వి. వరుణ్ మహబూబ్ నగర్ కే. సంగీత, నారాయణపేట వీరు ఈనెల 14 నుండి 16 వరకు అనంతపూర్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 6న మక్తల్ శ్రీ సత్యసాయి మందిరంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, మహబూబ్ నగర్ షూటింగ్ బాల్ అధ్యక్షుడు ఏ.ఆడమ్స్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు.జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొనుటకు తిరుపతికి తరలి వెళ్లిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రీడాకారులు. స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని రిటైర్మెంట్ తర్వాత కూడా గోపాలం క్రీడలకు సేవలు అందిస్తున్న అందులకు అభినందించారు.

## బౌరపూర్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి.

### - కలెక్టర్ బాధావత్ సంతోష్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** చెంచు సంప్రదాయాలతో బౌరపూర్ జాతర ఘనంగా నిర్వహించాలని ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు బౌరపూర్ జాతర, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని,గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల దట్టమైన అటవీ లోతట్టు ప్రాంతంలో ప్రకృతి ఒడిలో మధ్య వెలిసిన లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ బౌరాపుర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచుల ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి జరిగే కళ్యాణ మహోత్సవం, చెంచు జాతర ఏర్పాటు పై వివిధ శాఖల అధికారులు, చెంచు పెద్దల జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ చెంచు గిరిజనుల సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బౌరపూర్ జాతరను ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఆధ్యాత్మికంగా, దైవికంగా, అన్ని నిబంధనలు పాటిస్తూ ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న జాతర రథోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివాసీ పూజారులతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాతర ప్రాంగణం అంతటా తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందితో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు వచ్చే చెంచు ప్రజలకు సరిపడే విధంగా భోజన వసతులు కల్పించాలని కలెక్టర్ డిటిడిఓను ఆదేశించారు. అలాగే పారిశుధ్యం, వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.భక్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జాతర పర్యవేక్షణ కోసం అన్ని శాఖల అధికారులతో నోడల్ ఆఫీసర్లను నియమించామని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చెంచు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెంచు నాయకులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, పిఓ ఐటీడీఏ మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు అప్పా పూర్ పెంట గ్రామ సర్పంచ్ శివమ్మ, చెంచు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్యన్యూస్:** అమ్రాబాద్ మండలంలో గల శ్రీ రాయలగండి లక్ష్మీ చెన్నకేశవ జాతర బ్రహ్మోత్సవాల పై ఏర్పాట్లపై శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ రాయలగండి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఈ జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖ అధికారులకు ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం భక్తులు కులమతాలకు అతీతంగా కళ్యాణ మహోత్సవానికి హాజరు కాగలరని మనవి చేశారు.ఈ జాతరలలోని వివిధ సంస్కృతిక కార్యక్రమాల పాటు వాలీబాల్ క్రీడాలు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని,జాతర ఏర్పాట్లపై రాయల గండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థాన కమిటీకి ప్రత్యేక ఆదేశాలు జారీచేసి భక్తులకు, ప్రజలకు, అందుబాటులో ఉండి జాతర బ్రహ్మోత్సవాలు అధికారులతో సమన్వయం చేస్తూ ఏర్పాట్లను విజయవంతం చేయగలరని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు,శ్రీలక్ష్మీ చెన్నకేశవ దేవస్థాన కమిటీ సభ్యులు, చెన్నకేశవ స్వామి భక్తులు,ప్రజా ప్రతినిధులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే ఆశా కార్యకర్తలకు పారితోషకాలు ఇవ్వాలి : సీఐటీయు



**గద్వాల సూర్య న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న పురపాలక ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు పారితోషకాల ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేస్తూ, శుక్రవారం జిల్లా కేంద్రంలోని డి ఎం ఎచ్ ఓ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్ అసగర్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికల ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు పారితోషకాలు ఇవ్వకుండా పనులు చేయించుకోవడం సరి కాదన్నారు. జాబ్ చార్ట్ లో లేని పనులను చేయిస్తున్నప్పుడు, పారితోషకం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే ఆశా కార్యకర్తలు పోలింగ్ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్నారని అన్నారు. విద్యా, ఎన్నికలు తదితర ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నప్పుడు ఆశా వర్కర్లను వినియోగించడమే కానీ వారికి విధులు నిర్వహించినందుకు గాను ఎటువంటి పారితోషకాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధులు నిర్వహించడనికి వెళ్లిన సందర్భంగా ఆశా కార్యకర్తలకు కనీస వసతులు కల్పించడం లేదని, విధులు నిర్వహించడనికి అవసరం ఐన ఫర్నిచర్ అందుబాటులో ఉంచడం లేదని, చివరికి విధులు ముగించుకొని పస్తులతో ఉంటూ, ప్రయాణాలకు సైతం సొంత ఖర్చులతో ఇంటికి రావలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పనికి తగ్గ వేతనాలు రాక, సక్రమంగా పారితోషాకాలు రాక అదనపు పని భారాలతో ఇబ్బందులు పడుతున్న ఆశాలకు పని చేయించుకుని పారితోషకాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న లేప్రసి సర్వే డబ్బులు ఇవ్వలేదని,నెల గడిచి ఆరు రోజులు అయినప్పటికీ ఇప్పటికీ చాలామంది ఆశాలకు పారితోషకాలు వారి ఖాతాలలో జమ చేయలేదని అన్నారు. కావున ఎన్నికల విధులు నిర్వహించిన వారికి పారితోషకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత ఆశా కార్యకర్తలు వీ.పద్మ, నా శ్రీదేవి,నాగమ్మ, కవిత పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై జిల్లాస్థాయి పర్యవేక్షణ

### - పర్యవేక్షణ బృందాలతో డీఈఓ రమేష్ కుమార్ రివ్యూ సమావేశం



**నాగర్ కర్నూల్,ఎడ్యుకేషన్,సూర్య న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు నియమించబడిన జిల్లాస్థాయి పర్యవేక్షణ బృందాలతో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నాగర్ కర్నూల్లో జరిగిన ఈ సమావేశంలో గత నెల రోజులుగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది పర్యవేక్షణ బృందాలు చేసిన పరిశీలనలపై సమగ్రంగా చర్చించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, రికార్డు రిజిస్టర్ల నిర్వహణ, పదవ తరగతి తరగతుల నిర్వహణ విధానం, మూడో తరగతికి సంబంధించిన ఎఫ్ఎల్ఎస్ పరీక్షల అమలు, విద్యార్థుల అభ్యసన ఫలితాలు వంటి అంశాలను డీఈఓ కులంకషంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, పర్యవేక్షణ బృందాలు పాఠశాలలకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించాలని, మౌలిక వసతుల స్థితిగతులు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడంతో పాటు, ఉపాధ్యాయులు వర్క్ బుక్స్‌ను ఎంతవరకు సమర్థవంతంగా వినియోగిస్తున్నారో కూడా గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, నరహరి, బాలిశ్వర్, నాగరాజు, అలాగే జిల్లాస్థాయి తనిఖీ బృందాల సభ్యులైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
7 ఫిబ్రవరి 2026

## కష్టపడి చదివే విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి బహుమతులు

**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చక్కటి అవకాశం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మహబూబ్నగర్ బ్రాంచ్ వారి సూచించారు గురువారం జూలపల్లి కొమిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకో తెలంగాణ కార్యక్రమం యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు రెండు పాఠశాలలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తున్న ఐదు లక్షల రివార్డ్ గెలుచుకోవాలని ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పక్షాన ప్రతిభావంతులైన 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ రూపాయలు 2.2 కోట్ల నగదు బహుమతి అందిస్తున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ పేద విద్యార్థులకు సహాయపడేలా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు అభినందనీయమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు అన్నారు ఎగ్జిక్యూటివ్ అశోక్ కుమార్, రవి, కార్యక్రమంలో కొమిరెడ్డిపల్లి సర్పంచ్ సుజాత, ఇంచార్జి హెచ్ఎం రామ్ గోపాల్ నాయక్, ఉపాధ్యాయులు, జూలపల్లి హెచ్ఎం బాబ్య నాయక్, ఆశప్ప, దివాకర్ రెడ్డి, గోపాల్, రమేష్, విష్ణుకుమార్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ సమయంలో పి ఓలకు ఏవైనా సందేహాలు తలెత్తితే వారికి అందజేసిన పి ఓ హ్యాండ్‌బుక్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అందులో అన్ని విషయాలు స్పష్టంగా పొందుపరిచినట్లు తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పి ఓ డైరీ అత్యంత కీలకమైనవని, వాటిని ఎలాంటి తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు.




## జడ్.పి.హెచ్.ఎస్ ముష్టిపల్లి పాఠశాలకు అంబేద్కర్ యువజన సంఘం మైక్ సెట్ అందజేత.

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ (గ్రానూ) ఉన్నత పాఠశాలకు గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మైక్ సెట్‌ను అందజేశారు. సుమారు రూ.20,000 విలువైన మైక్ సెట్ను పాఠశాల అవసరాల కోసం విరాళంగా అందించడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వట్టిపల్లి కురుమూర్తి, గ్రామ సర్పంచి కృష్ణమ్మ విష్ణు, ఉప సర్పంచ్ జగదీష్, వార్డు మెంబర్లు చింతకింది చెన్నమ్మ, చింతకింది పర్వతాలు, వట్టిపల్లి బాలరాజు పాల్గొన్నారు. అలాగే సంఘం సభ్యులు వెంకట్, కాసిం, బాలరాజు, లింగం, గ్రామ యువకులు మల్లేష్, శ్రీరామ్, తిరుపతి, జయరాముడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డా. మంద సురేఖ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు డా. మంద సురేఖ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామ సంఘాలు, యువజన సంఘాలు ముందుకు రావడం ఎంతో సంతోషకరం. మైక్ సెట్ వల్ల ప్రార్థన సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరింత సక్రమంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుంది అని తెలిపారు. మైక్ సెట్‌ను పాఠశాలకు అందజేసినందుకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యాభివృద్ధికి ఇటువంటి సహకారం భవిష్యత్ తరాలకు ప్రోత్సాహకరంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆశలతో సమావేశం

**ఇటిక్యాల సూర్యా న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇటిక్యాలలో డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో ఆశా డే మీటింగ్ జరిగినది. ఈ సమావేశం వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను గుర్తించడం వారికి ఆరోగ్య పరీక్షలను చేయించడం మరియు మందులను పంపిణీ చేయాలని సూచించారు గర్భిణీ స్త్రీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇటిక్యాలకు 102 వాహనం ద్వారానే తీసుకురావాలని సూచించారు మరియు ఆరోగ్య సమస్యలున్న గర్భిణీ స్త్రీలను గద్వాలకు తీసుకువెళ్లాలని సూచించారు మరియు ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగాలని సూచించారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళరాదని సూచించారు మరియు 30 సంవత్సరములు పైబడిన వారందరి కి బీపీ, షుగర్ పరీక్షలు చేయాలని సూచించారు ఎవరికైనా బిపి, షుగర్ వ్యాధులు ఉన్నచో వారికి మందులను మన పీహెచ్సీలో ఇప్పించాలని సూచించారు మరియు వేరే ఇతర వ్యాధులు ఉన్నచో వారిని కూడా గుర్తించి పీహెచ్సీకి పంపాలని సూచించారు ఈ విధంగా మిగతా ఆరోగ్య కార్యక్రమాలన్ని 100% పూర్తి చేయాలని సూచించారు.



# పియు అధ్యాపకుడికి పీహెచ్‌డీ అవార్డు

**- గణితశాస్త్ర రంగంలో విశేష పరిశోధన - విద్యా, పరిశోధనలతో ప్రత్యేక గుర్తింపు**

**మహబూబ్‌నగర్ పియూ సూర్య న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగంలో గత పదిహేనేళ్లుగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న డా. నాగరాజు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు.వనపర్తి జిల్లా మదనపూర్ మండలం గోపన్ పేట్ గ్రామానికి చెందిన డా. నాగరాజు అనంతమ్మ--రాములు దంపతుల కుమారుడు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఆయన చిన్ననాటి నుంచే విద్యపై ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ప్రాథమిక విద్యను జెడ్పీహెచ్ఎస్ దుప్పల్లి పాఠశాలలో పూర్తి చేసి, ఇంటర్మీడియట్‌ను విజ్ఞాన్ జూనియర్ కాలేజ్, వనపర్తిలో పూర్తి చేశారు. అనంతరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, వనపర్తిలో డిగ్రీ చదివారు. ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గణితశాస్త్రంలో పీజీ పూర్తి చేశారు.అధ్యాపకుడిగా పాలమూరు విశ్వవిద్యాలయంలో చేరిన తర్వాత బోధనతో పాటు పరిశోధన రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన డా. నాగరాజు, 2018లో సెట్ అర్హత సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీకి అడ్మిషన్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ కిషన్ గారి పర్యవేక్షణలో కంప్యూటేషనల్ అనాలిసిస్ ఆఫ్ ఫ్లూయిడ్ ఫ్లో ఓవర్ ఏ స్ట్రెచింగ్ సర్ఫేస్ / కోన్ ఎంబెడెడ్ ఇన్ పోరస్ మీడియా అనే అంశంపై లోతైన పరిశోధన చేశారు. ఈ పరిశోధనలో పోరస్ మాధ్యమంలో ఉన్న స్ట్రెచింగ్ ఉపరితలం లేదా కోన్‌పై ద్రవ ప్రవాహం ఎలా ప్రవర్తిస్తుందో గణిత మోడళ్ల సహాయంతో విశ్లేషించారు. ముఖ్యంగా ప్రవాహ ప్రవర్తన, షీర్ స్ట్రెస్, ఉష్ణ బదిలీ లక్షణాలపై సమగ్ర అధ్యయనం చేసి, సమర్థవంతమైన ఇంజినీరింగ్ మరియు పరిశ్రమల సిస్టమ్‌ల రూపకల్పనకు ఉపయోగపడే సూచనలు అందించారు. సంబంధిత వైవా వోస్ పరీక్షను విజయవంతంగా ఎదుర్కొని పీహెచ్‌డీ పట్టాను పొందారు. డా. నాగరాజు చేసిన పరిశోధన ఫలితాలు ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక జర్నళ్లలో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధనలు ఫ్లూయిడ్ మెకానిక్స్, థర్మల్ ఇంజినీరింగ్, శక్తి సమర్థత, పరిశ్రమల డిజైన్ వంటి విభిన్న రంగాలకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. బోధనతో పాటు పరిపాలనా రంగంలోనూ ఆయన విశేష సేవలందించారు. విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ విభాగ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అనేక సామాజిక కార్యక్రమాలు, అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ శుక్రవారం డా. నాగరాజును అభినందించారు. పరిశోధనలను నిరంతరం కొనసాగిస్తూ బృందాలుగా ఏర్పడి పరస్పర సహకారంతో పరిశోధనలు చేస్తే సమాజానికి దిశానిర్దేశం చేసే ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. పోరస్ మాధ్యమంలో ద్రవ ప్రవాహంపై చేసిన ఈ పరిశోధన భవిష్యత్‌లో సమర్థవంతమైన సిస్టమ్ రూపకల్పనకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. రమేష్ బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డా. ప్రవీణ, ప్రిన్సిపల్ డా. మధుసూదన్ రెడ్డి, గణితశాస్త్ర విభాగాధిపతి సురేష్, అధ్యాపకులు డా. రవీందర్ రెడ్డి, డా. మధు, డా. రవికుమార్, డా. రామ్మోహన్, పీఆర్వో డా. గాలన్న తదితరులు పాల్గొన్నారు. వారు డా. నాగరాజు సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి,

**- పిఓ, ఎపిఓలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లాలో ఫిబ్రవర్ 11 న నిర్వహించబోయే మహబూబ్ నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఎస్వీఎస్ ఆడిటోరియంలో నిర్వహించిన పి ఓలు, ఎ పి ఓ లరెండో విడత శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పి ఓలు, ఎ పి ఓలు ఇప్పటికే పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని, వారికి ఎన్నికల నిర్వహణపై మంచి అనుభవం ఉన్నదని, అదే స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పి ఓలకు ఇచ్చిన ఎన్నికల నియమావళి హ్యాండ్‌బుక్‌ను భగవద్గీతలా భావించి ప్రతి అంశాన్ని శ్రద్ధగా చదివి ఎన్నికల నిర్వహణ పై మరింత అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు పి ఓలు, ఎ పి ఓలు, ఓ పి ఓలను నియమించామని అన్నారు. ప్రతి పోలింగ్ పార్టీ బృందంలో ఒకరు లేదా ఇద్దరు మహిళా సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందురోజు పి ఓలు, ఎ పి ఓలు, పోలింగ్ సిబ్బంది తమ తమ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఉదయం 9 గంటలకే చేరుకోవాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో, భూత్పూర్ మున్సిపాలిటీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని దేవరకద్ర మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సమయానికి చేరుకుని స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ పోలింగ్ సామగ్రిని స్వీకరించాలని సూచించారు. సామగ్రి స్వీకరణ సమయంలో చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని వస్తువులు ఉన్నాయా లేదా సరి చూసుకోవాలని , బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ సరిగా ఉందా, సీరియల్ నెంబర్లు ఓటర్ లిస్ట్ మార్క్డ్ కాపీతో సరిపోతున్నాయా, ఫారం-7 ప్రకారం పోటీ అభ్యర్థుల పేర్లు, బ్యాలెట్ పేపరుతో పోల్చి సరిగా ఉన్నాయా పరిశీలించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ సరిగా పని చేస్తుందా లేదా నిర్ధారించుకోవాలని అన్నారు. పోలింగ్ సామగ్రి స్వీకరించిన అనంతరం భోజనాలు చేసి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్కార్ట్ వాహనాల్లోనే సాయంత్రంలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ముందురోజే అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు మార్కింగ్ చేసి ఆ పరిసరాల్లో ఎలాంటి ఎన్నికల ప్రచారం జరగకుండా చూడాలని పి ఓలకు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ విధానాన్ని సూచించే స్టిక్కర్లు, పోస్టర్లు గోడలపై అంటించాలని, మోడల్ పోలింగ్ కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా చైర్లు, టేబుళ్లు ఏర్పాటు చేసి కేంద్రాన్ని సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి ఓటరు తనకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్‌ను తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్‌లోనే వేస్తున్నాడా లేదా పర్యవేక్షించాలని, అందుకు బ్యాలెట్ బాక్స్‌ను పి ఓకు సమీపంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ పేపర్ అకౌంట్, పి ఓ డైరీలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పై అధికారులను సంప్రదించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐఏఎస్ మాట్లాడుతూ పి ఓలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించి, రూల్ పొజిషన్‌కు అనుగుణంగా ఎన్నికల సమయంలో తమ విధులన నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## ఇంగ్లీష్ నైపుణ్యాలతో పాటు జ్ఞాపకశక్తిని మెరుగుపరచుకోవాలి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ నైపుణ్యాలతో పాటు జ్ఞాపకశక్తిని ఎలా మెరుగుపరచుకోవాలి అనే అంశంపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమం అన్ని గ్రూపుల విద్యార్థుల కోసం నిర్వహించిన ఇన్నోవేటివ్ మరియు కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హైదరాబాద్‌లోని ఆంగ్లయగ్నం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్టర్ ఎ .ఎస్. రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఇంగ్లీష్ ట్రైనర్‌గా 20 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. మోటివేషనల్ స్పీకర్‌గా, టి శాట్ మరియు ఇతర వేదికలపై నిపుణుల ప్రసంగాలు అందిస్తూ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్నారు. జ్ఞాపకశక్తి పెంపొందించుకునే పద్ధతులు, చదువు మీద ఏకాగ్రత, రోజువారీ అలవాట్లు మరియు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకునే సులభమైన మార్గాల గురించి విద్యార్థులకు వివరించారు. జ్ఞాపకశక్తి అభివృద్ధి ద్వారా విద్యార్థులు విద్యలో మరియు వ్యక్తిత్వ వికాసంలో ముందుకు సాగవచ్చని తెలిపారు.రిసోర్స్ పర్సన్ విద్యార్థులకు జ్ఞాపకశక్తి మెరుగుదలకు సంబంధించిన ప్రత్యేక పద్ధతులను మరియు ఇంగ్లీష్ భాషను సరైన విధంగా ఉపయోగించే సాంకేతికాలను శిక్షణగా అందించారు. 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వర్క్‌షాప్‌లో భాగంగా నిర్వహించిన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించి, గ్లోబల్ స్థాయిలో పోటీ సామర్థ్యం, ఉపాధి అవకాశాలు మరియు ఇతర రంగాల్లో ఎదగడానికి విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఎంత ముఖ్యమో వివరించారు. ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. జె. శ్రీదేవి విద్యార్థుల సామర్థ్యవృద్ధి కోసం, ముఖ్యంగా జ్ఞాపకశక్తి మరియు ఇతర నైపుణ్యాల అభివృద్ధి కోసం ఇటువంటి వర్క్‌షాప్‌లు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా, ప్రేరణాత్మకంగా నిలిచింది. ఈ వర్క్‌షాప్ నిర్వహణలో సభ్యులు డా. పి. ఉషా, డా. ఎన్. మార్కండేయ మరియు వాసంతి నిర్వహణ సభ్యులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ ఈ. నవీన్, డి ఇ ఓ ప్రవీణ్ కుమార్, సి ఎం ఓ సుధాకర్, ఎ యం ఓ దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్ బైకాని, శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు మహిళా సంఘాల బలోపేతం కావాలి ఆర్థికంగా ఎదగాలి

## - ఏప్పి కోర్ సంస్థ బృందం సభ్యుల సూచన
## - మండల చెంచు మహిళా సమాఖ్య పనితీరు పరిశీలన



**లింగాల, సూర్య న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా మండల పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలోని చెంచు పెంటలు, గ్రామాలలోని చెంచు గిరిజన మహిళలు ఆర్థిక సాధికారికత కోసం సంఘాలను బలోపేతం చేసుకుంటూ పొదుపు చేసుకుని తమ జీవితాన్ని సుఖమయం చేసుకుంటూ ఎదగాలని ఏప్పి కోర్ సంస్థ సభ్యులు లక్ష్మయ్య, సతీష్,బ్యుల సూచించారు. శుక్రవారం లింగాలలోని చెంచు మహిళా సమాఖ్య కార్యాలయంలో చెంచు మండల మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం జరిగింది. చెంచు మహిళా సమైక్య సీసీ రాజు ఎజెండాలోని అంశాలను సభ దృష్టికి తీసుకొని రాగా వాటిపై చర్చించారు. సమీక్ష కార్యక్రమంలో వారు పాల్గొని చెంచు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పొదుపు సంఘాల పనితీరును పరిశీలించారు. చెంచు పొదుపు సంఘాల పటిష్టతకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచు గిరిజన మహిళలు ఆర్థిక స్వలాంభన సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. చెంచు మహిళలు పొదుపు సంఘాల్లో భాగస్వాములను చేసి సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. మహిళలను ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే కొత్త వారికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మహిళలను చైతన్య పరుచుతూ వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ సంఘాలు తరచుగా సమావేశమయ్యి సంఘాల నిర్మాణం వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించుకోవాలని సూచించారు. చెంచు గిరిజన మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవతీసుకుంటూ ప్రభుత్వ కార్యకలాపాలలో మహిళలను భాగస్వాములను చేస్తూ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో చెంచు సమాఖ్య సిసి రాజు, అకౌంటెంట్ మంజుల, మండల చెంచు మహిళా సమాఖ్య ప్రతినిధులు లక్ష్మమ్మ అలివేల సాలెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి.... అభివృద్ధి చేస్తా

## - 21వ డివిజన్ బిజెపి అభ్యర్థి గుండా సంతోష్



**పాలమూరు సూర్య న్యూస్:** ఆదరించండి 21వ డివిజన్ అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి అభ్యర్థి గుండా సంతోష్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీ, బూరగుట్ట మంగలిగుట్ట పద్మావతి కాలనీలో విస్తృతంగా ప్రచారం చేశారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే తక్షణమే సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు, కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని, ప్రజలకు భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం, బలహీన వర్గాలకు దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ స్కూల్ బ్యాగుల పంపిణీ చదువుల కానుకగా ఇస్తానని పార్కులు అభివృద్ధి చేసి ప్లాస్టిక్ రైతు డివిజన్ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. అమూల్యమైన ఓటును కమలం పువ్వు పైవేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# 11.వ వార్డులో దూసుకెళ్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి. అరుణాచలం వనజ నవీన్.



**దేవరకద్ర సూర్య న్యూస్ :** 11వ వార్డులో దూసుకెళ్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి వనజ నవీన్. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ వార్డులో ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా. మొదటిసారిగా అవకాశం వచ్చింది అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తానని వారు కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న

## 21వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రెడ్డి





**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి జి. రాజేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సేవా దృక్పథం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచన అనుభవం కలిగిన వ్యక్తిగా ముందుకు వచ్చానని శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ అండతో, ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో డివిజన్లో మౌలిక సమస్యలన్నీ పరిష్కరించి డివిజన్ ను ప్రథమ స్థానంలో నిలుపుతానని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు, స్థానిక ప్రజలు, నాయకులు రాజేందర్ రెడ్డిని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు.

# కష్టసుఖాల్లో తోడుంటా... ఆదరించండి

## - ఎనిమిదవ డివిజన్ బిజెపి అభ్యర్థి తీగల స్వాతి మధు





**పాలమూరు సూర్యన్యూస్ :** మీ కష్టసుఖాల్లో తోడుంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఒక్కసారి ఆదరించే గెలిపించాలని ఎనిమిదవ డివిజన్ బిజెపి అభ్యర్థి తీగల స్వాతి మధు ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం పాలకొండలో మహిళలు యువకులతో కలిసి భారీ ప్రదర్శన, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మౌలిక సమస్యలైన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న 2వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పెద్ద గొల్ల నర్సింహులు యాదవ్





**పాలమూరు సూర్య న్యూస్:** నగరంలోని 2వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పెద్ద గొల్ల నర్సింలు యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కార్పొరేటర్ గా పెద్ద గొల్ల నరసింహులు గెలుపును కాంక్షిస్తూ యువకులు, మహిళలు, అభిమానులు, మిత్రులు గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలు మురుగు కాలువలు నిర్మాణం చేపట్టి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని నర్సింలు యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు.

# 6 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కాటం అనిత ముమ్మరంగా ప్రచారం.. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత





**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి 6 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాటం అనిత, శుక్రవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాననిఆమె చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గిద్దే బుద్దన్న హరిజనవాడలో మరణించడంతో వారి కుటుంబానికి అండగా నేను ఉంటానని ఆర్థిక సహాయాన్ని అందజేశారు కాటం అనిత. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నా లక్ష్యం... ఒక్కసారి ఆశీర్వదించండి

## - 20 వ డివిజన్ బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** 20 వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు వచ్చానని ఆశీర్వదించి గెలిపించాలని బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణంతోపాటు, పార్కులు అభివృద్ధి చేస్తానని, వీధిలైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ఎంపీ డీ.కే. అరుణ సహకారంతో కేంద్రం నిధులు తీసుకువచ్చి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. అమూల్యమైన ఓటు ను కమలం గుర్తుపై వేయాలని కోరారు.

# 8వ డివిజన్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి మూశ సరస్వతి నరేందర్ విస్తృత ప్రచారం



**పాలమూరు సూర్య న్యూస్:** తనలో కార్పొరేటర్ గా గెలిపించాలని కోరుతూ 8వ డివిజన్ బీ ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతీ నరేందర్ శుక్రవారం పాలకొండ, సుబ్రహ్మణ్యం కాలనీ భాగ్యనగర్ కాలనీ లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, తాను గెలిస్తే సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేస్తానని ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# బిజెపి గెలుపు అభివృద్ధికి మలుపు

## - 25వ డివిజన్ బిజెపి అభ్యర్థి పాండురంగారెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** బిజెపి గెలుపు అభివృద్ధికి మలుపుగా ముందుకు సాగుతానని బిజెపి అభ్యర్థి ఎస్ పాండురంగారెడ్డి శుక్రవారం విశితంగా ప్రచారం నిర్వహించారు. గతంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు ఉంచుకోవాలని, అనుభవం కలిగిన వ్యక్తిగా డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రథమ స్థానంలో నిలుపుతానని ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# వెట్టి చేయించుకున్నారు చనిపోయాడని వదిలేశారు

## - న్యాయం చేస్తామని చెప్పి మోసం చేశారు

## - బాధిత కుటుంబం ఆరోపణ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** 11సంవత్సరాలుగా వెట్టి పనులు చేయించుకొని చనిపోయాడని వదిలివేశారంటూ బాధిత కుటుంబం శుక్రవారం వాపోయింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇప్పటూరు గ్రామానికి చెందిన బెస్త యాదయ్య(55)గత 11సంవత్సరాలుగా గ్రామ శివారులో గల జవాన్ గార్డింగ్ సర్వీస్ సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించేవాడని,కానీ కంపెనీవారు సెక్యూరిటీ గార్డ్ విధులే కాకుండా ఇతర పనులను కూడా వెట్టి చేయించేవారని,ఈ క్రమంలో గత నెల 1వ,తేదీన విధులలో ఉన్న యాదయ్యకు బోర్ మోటార్ పంపు పనులు చెప్పడంతో అవగాహన లేనియాదయ్య బోర్ మోటార్ పనులు నిర్వహిస్తుండగా అనుకోకుండా యాదయ్య కరెంటు షాక్ గుర్రై అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని.దీంతో సోలార్ కంపెనీ యాజమాన్యం యాదయ్య గుండె నొప్పితో చనిపోయాడని కుటుంబ సభ్యులకు ఆలస్యంగా సమాచారం ఇవ్వడం జరిగిందని.దీంతో కుటుంబ సభ్యులు కొందరి గ్రామస్తుల సహకారంతో యాదయ్యను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి,అటు నుంచి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.అక్కడి వైద్యులు యాదయ్యను పరీక్షించి అప్పటికే చనిపోయాడని నిర్ధారణ చేశారు.దీంతో సోలార్ కంపెనీ యాజమాన్యం చనిపోయిన యాదయ్య అంతిమ సంస్కారానికి కొంత డబ్బును ఇవ్వడం ఇవ్వడంతోపాటు యాదయ్య కుటుంబానికి న్యాయం చేస్తామని తెలపడం జరిగిందని,అంతేకాకుండా సోలార్ కంపెనీ వాళ్ళు ఆంగ్లం రాని యాదయ్య భార్య బాలమణితో,ఆంగ్ల భాషలో ఉన్న పత్రాలపై సంతకాలు తీసుకోవడం జరిగింది.కాగా ఈనెల 22వ,తేదీన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వాళ్ళు ఇచ్చిన పోస్టుమార్టం రిపోర్ట్ లో యాదయ్య కరెంట్ షాక్ గుర్రై చనిపోయినట్లు తేలింది.దీంతో యాదయ్య భార్య బాలమణి శుక్రవారం మాట్లాడుతూ తనభర్త యాదయ్య చనిపోవడానికి సోలార్ కంపెనీ యాజమాన్యమే కారణమని, సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న యాదయ్యకు ఇతర పనులు అప్పజెప్పడం వలన కరెంటు షాక్ గుర్రై చనిపోయినట్లు, యాదయ్య పైననే కుటుంబం మొత్తం ఆధారపడి ఉన్నామని, తన భర్త చనిపోవడంతో కుటుంబం మొత్తం దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, కన్నీటి పర్యంతమైంది.ఇప్పటికైనా జవాన్ గార్డింగ్ సంస్థ యాజమాన్యం తమకు తగిన న్యాయం చేయాలని ఆమె ఆరోపించింది.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లాలో టీజీ ఎంఐఎస్ డీసీ ఏజెన్సీ చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రూ. 34 కోట్ల తో చేపట్టిన 150 పడకల మక్తల్ నూతన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ ఆ తర్వాత నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన దాదాపు 90 శాతం పనులు పూర్తయిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రూ.8.50 కోట్ల తో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో డోర్స్, కిటికీలు, ఇతర ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను నెల లోపు పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. అనంతరం రూ.26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/ జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ.40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ (మదర్చైల్డ్ హాస్పిటల్) నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. కాలేజీలో రెండు బ్లాకులలో నిర్మాణంలో ఉన్న స్టడీ హాల్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్ బ్లాక్, మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్ కి అటు వైపు కొంత స్థలం చుట్టూ కూడా ప్రహరీని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఐఎస్ డీసీ ఈ ఈ వేణు గోపాల్, చేనేత జౌళి శాఖ అధికారి సాయిబాబా, ఏ. ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

## - మున్సిపల్ అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తా ఆశీర్వదించండి

## - సమాఖ్య స్ఫూర్తి విరుద్ధంగా కేంద్ర చట్టాలు



**మాగనూర్ సూర్య న్యూస్ :** కేంద్ర బిజెపి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా చట్టాలను సవరిస్తూ కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్ ఆరోపించారు. మాగనూరు మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో కు కలిసి ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్లకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ,పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ తదితర సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంతృత్వ, దౌర్జన్యపూరితంగా తన ఆధీనంలోకి తీసుకొని మార్చేసిందని విమర్శించారు . ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ సిఫారసులను సైతం పూచిక పుల్లలాగా తీసిపారేశారని విమర్శించారు. బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మికుల హక్కుగా పొందారని, కానీ కేంద్ర ప్రభుత్వం సవరించిన కార్మిక చట్టాల ద్వారా సంఘం పెట్టుకునే హక్కు, నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నారని విమర్శించారు. హై ర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి ఉద్యోగులకు మంగళం పాడారని, కోర్ ఆక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్టుకు కార్మికులను నియమించుకోవడం చేశారన్నారు. ఈ విధానం వల్ల పెట్టుబడిదారులకు అనేక రేట్లు లాభాలు పెంచుకునేందుకు అవకాశం కల్పించారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర జాబితాలో ఉన్నటువంటి అంశాలపై సైతం చట్టాలు చేయడం అన్యాయం అన్నారు. ఫిబ్రవరి 12 న జరగబోయే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు , కర్షకులు, వ్యవసాయ కూలీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు అరిఫ్, హనుమంతు, నరసింహులు, కాసిం, మారెమ్మ, మారెప్ప, సంగమ్మ, తిప్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల భద్రతకు కట్టుదిట్టు చర్యలు : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్.



**గద్వాల సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., తెలిపారు. పురపాలక ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువుల తరలింపును అరికట్టే లక్ష్యంతో జిల్లాలో మొత్తం 04 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందులో మూడు ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, ఒకటి ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్ట్ ఉన్నట్లు తెలిపారు. బల్గేరా మరియు సుంకేసుల డ్యామ్ చెక్‌పోస్టులు పురపాలక ప్రాంతాలకు దూరంగా ఉండటంతో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అలాగే పురపాలక ప్రాంతాలకు అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకునే ఉద్దేశంతో క్లోజ్ మానిటరింగ్ కోసం వీటిని పురపాలక ప్రాంతాలకు సమీపంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. బల్గేరా చెక్‌పోస్ట్ -- గట్టు పోలీస్ స్టేషన్ పరిధి (ప్రస్తుతం తుపత్రాల వద్ద -- అయిజ పోలీస్ స్టేషన్ పరిధిలో), సుంకేసుల డ్యామ్ చెక్‌పోస్ట్ - రాజోలి పోలీస్ స్టేషన్ పరిధి (ప్రస్తుతం వడ్డేపల్లి శివారులోని పట్టణ ప్రకృతి వనం వద్ద -- శాంతినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో), ర్యాలంపాడు చెక్‌పోస్ట్ - అలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధి. జూరాల డ్యాం చెక్‌పోస్ట్ -- ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 10 స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. వీటిలో 04 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, 06 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ ఉన్నాయి. ఈ టీమ్స్ చెక్‌పోస్టుల వద్దతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిబంధనల మేరకు వాహనాలపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానాస్పద వస్తువులు, అక్రమ నగదు తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. పురపాలక పరిధుల వారీగా గద్వాల్‌లో ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, రెండు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్, అయిజలో ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, రెండు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్, వడ్డేపల్లిలో ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, ఒక స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్, అలంపూర్‌లో ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, ఒక స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు గద్వాల్ పురపాలక పరిధిలోని స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమావత్ ముని నాయక్, ఆర్ఎస్ఐ వెంకటేష్, సివిల్ పీసీ గోవిందులు చురుకుగా విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు చేస్తున్న తీరును ఎస్పీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎన్నికల సమయంలో చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురపాలక ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పీ గారితో పాతు గద్వాల్ డి ఎస్పీ మొగిలయ్య, , గద్వాల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకరమైన దిగుబడులు



**ఐజ సూర్య న్యూస్ :** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ మరియు కృషి సఖిలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణలో భాగంగా, నాలుగో రోజు శుక్రవారం మహిళా ప్రతినిధులు క్షేత్ర స్థాయి సందర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా నౌరోజీ క్యాంపులోని ఎం. నాగేశ్వరరావు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని మరియు ఉప్పల ప్రహ్లాద రెడ్డి సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని అధికారులు, కృషి సఖిలు సందర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు పొలంలో సాగు చేస్తున్న ఐదు అంచల పంటల విధానం, ప్రకృతి పద్ధతిలో పండిస్తున్న మామిడి, వరి, కూరగాయల సాగు మెలకువలను పరిశీలించారు. కృషి సఖిలకు వివిధ రకాల కషాయాల తయారీ, వాటి ఉపయోగాలు మరియు ఆవశ్యకతను నిపుణులు వివరించారు. అనంతరం ప్రహ్లాద రెడ్డి గారి ఆయిల్ పామ్ తోటలో ప్రకృతి వ్యవసాయంతో పాటు అనుబంధంగా చేపడుతున్న గొర్రెలు, కోళ్లు మరియు చేపల పెంపకం (సమీకృత వ్యవసాయం) విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు సక్రియ నాయక్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు లేకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారులు సుబ్బారెడ్డి, శ్రీలత, ఆత్మ సిబ్బంది శ్రీకాంత్, సిఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉపేందర్, వీరబాబు, ఐజ ఎఫ్.పి.ఓ సభ్యులు మరియు కృషి సఖిలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'జోగులాంబ జనరిక్ మెడికల్ స్టోర్' ప్రారంభం



**ఐజ సూర్య న్యూస్ :** జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అయిజ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జోగులాంబ జనరిక్ మెడికల్ స్టోర్' ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని గ్రోమార్ పక్కన సంకాపురం గ్రామానికి చెందిన కురువ రఘు ఈ మెడికల్ స్టోర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు హాజరై, రిబ్బన్ కట్ చేసి స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన మందులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని పేర్కొంటూ, యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్టోర్ యజమాని కురువ రఘు, సంకాపురం రాముడు ని శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈడిగొనిపల్లి సర్పంచ్ భర్త బడేసాబ్ యాదవ్, సంకాపురం ఉప సర్పంచ్ ఈశ్వర్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను మార్కెట్ యార్డులో విక్రయించాలి.
## మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రైతులు పండించిన ప్రతి గింజను మార్కెట్ యార్డులో విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ రైతులకు సూచించారు. శుక్రవారం మార్కెట్ యార్డులో వేరుశనగ గరిష్ట ధర 10911, మోడల్ ధర 10656, కనిష్ట ధర 8066, అదేవిధంగా కందులు గరిష్ట ధర 7599, మోడల్ ధర 7404, కనిష్ట ధర 7221 ధర పలికింది. 64 మంది రైతులు 521 క్వింటాల వేరుశనగ, కందులను మార్కెట్లో విక్రయించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారుల చేత రైతులు మోసపోవద్దని మార్కెట్ యార్డులోనే తమ పంటలను విక్రయించాలని ఆమె సూచించారు, రైతులు పండించిన ప్రతి పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మధ్యాహ్న భోజనం తో పాటు త్రాగునీటి సదుపాయం కల్పిస్తున్నట్లు చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ పేర్కొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.
## కమిషనర్ మహమూద్ షేక్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ఓటు హక్కు ఉండి, వేరే ప్రాంతాలలో మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునే ఉద్యోగులు ఈనెల 8వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కల్వకుర్తి పురపాలక సంఘ కార్యాలయంలో వినియోగించుకోవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేవారు ఎన్నికల ఉత్తర్వులు కాపీ, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు తీసుకురావాలని కమిషనర్ మహమూద్ షేక్ సూచించారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** గ్రామీణ మహిళలు కేవలం పొదుపు సంఘాల కే పరిమితం కాకుండా స్వయం ఉపాధి నిర్ణయాధికారం కేంద్రాలుగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్వెజ్జి ఫెడరేషన్ భవనాల ను నిర్మిస్తుందని అచ్చంపేట మండల పరిధిలోని లక్ష్మాపూర్ (బిఎన్) సర్పంచ్ మోగావత్ సరిత సెక్ర అన్నారు. గురువారం గ్రామంలో 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాము, వసంత పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల పల్లపల్లి గ్రామంలో పదిలక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ ఐ ఈ జి ఎస్) పథకం కింద పది లక్షలు మంజూరు అయ్యాయని, మహిళలకు స్వయం ఉపాధి గ్రూపుల బలోపేతానికి ఒక వేదికగా ఈ భవనం నిలుస్తుందని, గ్రామీణ అభివృద్ధిలో మహిళల పాత్ర పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం సిద్దాపూర్ గుర్రం బండ దగ్గర శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చి రాములు , నాయకులు కార్యకర్తలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో చెంచుపెంటల్లో వైద్య శిబిరం



**లింగాల, సూర్య న్యూస్:** అటవీ శాఖ అపోలో ఫార్మసీ వారి సహకారంతో లింగాల సెక్షన్ పరిధిలోని అప్పాయిపల్లి, శ్రీరంగాపురం, ఎర్రపెంట గ్రామాల్లో శుక్రవారం ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం తో పాటు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెంచు పెంటలు, అటవీ పరిసర గ్రామ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు, ముఖ్యంగా గర్భిణీలు,వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో అడవుల్లో అగ్నిప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అటవీ సంపద సంరక్షణ ప్రాధాన్యతపై గ్రామస్తులకు డిఆర్ఓలు జగదేవ్, నరేంద్ర కుమార్ లు అవగాహన కల్పించారు. అటవీ సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ, శ్రీరంగాపురం సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ రేణయ్య లతో పాటు ఎఫ్‌బిఓలు ఖాదర్ బాషా, శివాజీ, రమేష్, రవీందర్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంచుల ఆరోగ్యానికి భరోసా
### - అమరగిరిలో స్పెషలిస్ట్ వైద్య శిబిరం
### - 148 మందికి వైద్య సేవలు
### - టీబీ నిర్ధారణకు ఎక్స్‌రే, ల్యాబ్ పరీక్షలు
### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్




**నాగర్ కర్నూల్,ఎడ్యుకేషన్, సూర్య న్యూస్:** ట్రైబల్ మరియు చెంచు ప్రజల ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ వైద్యులచే ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం పెంట్లవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎల్లూరు ఉపకేంద్రం, అమరగిరి గ్రామంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు, స్త్రీ రోగ నిపుణులు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ వైద్యులు పాల్గొని చెంచు, గిరిజన ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ,అమరగిరి సర్పంచ్ లింగమ్మ కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్ మాట్లాడుతూ ఎన్‌బిఎ – జీవన్ భవిష్య భారత్ టీబీ ముక్త్ అభియాన్, నాగర్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో టీబీ నిర్ధారణ కోసం ఎక్స్‌రేలు, ల్యాబ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. శిబిరానికి మొత్తం 148 మంది రోగులు హాజరుకాగా, 43 మందికి ఎక్స్‌రే పరీక్షలు, 72 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే ఇద్దరు చిన్న పిల్లల్లో కుపోషణకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు గుర్తించి, తగిన చికిత్సతో పాటు పోషకాహారంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ శరత్, డాక్టర్ జయచంద్ర ప్రకాష్, ఎంపీహెచ్ఈఓ సాయిరెడ్డి, సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ప్రభాకర్, దివాకర్, భాగ్యమ్మ, సరళమ్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలను కొనసాగిస్తూ చెంచు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు.

## మహిళా సంఘం భవనం నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఎంపీపీ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో పది లక్షలతో వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘము భవనంకు మాజీ ఎంపీపీ రామనాథం శుక్రవారం భూమిపూజ చేశారు ఈ కార్యక్రమంలో నీలంశేఖర్, ఉప సర్పంచ్ జరుపుల శివ కాంట్రాక్టర్ నరేందర్, వెలుగు సిసి లక్ష్మణ్, వీవీఓ నాగరాజు, సరిత,మహిళా సంఘం సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేపు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయండి

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** సాధారణ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ 2026ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు కలిగి ఉన్న వారు ఫిబ్రవరి ఈ రోజు మరియు రేపు(రెండు రోజుల పాటు) ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు జిల్లా ఎన్నికల అధికారి,కమిషనర్ మహబూబ్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ రామాంజనేయులు రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ (మెప్మా బిల్డింగ్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశామని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పనులను డైరెక్టర్ శివాజీ,ఎస్ఈ భీమా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను తొందరగా పూర్తి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ చంద్రమౌళి,అధికారులు పాల్గొన్నారు

## శ్రీశైలానికి పాదయాత్రగా శివస్వాములు



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** చిన్న చింతకుంట మండలంలోని వడ్డేమాన్ చిన్న వడ్డేమాన్ ఎదులాపూర్ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శివ స్వాములు శ్రీశైలంకు పాదయాత్రగా శుక్రవారం బయలుదేరారు. వడ్డేమాన్ లోని శివాలయంలో శివ స్వాముల ఇరుముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వాములు ఇరుముడులు కట్టుకుని శ్రీశైలంకు పాద యాత్రగా బయలుదేరి వెళ్లారు. శివ దీక్షలను చేపట్టి ఒంటిపూట భోజనంతోపాటు స్వామివారి ధ్యానంలో ఉంటూ శివనామస్మరణతో నిత్యం పూజలు చేసిన శివ స్వాములు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. ఫిబ్రవరి 12న శ్రీశైలానికి చేరుకుని స్వామివారికి ఇరుముడులు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ పాదయాత్రలో పుల్లరి రాజు, దామోదర్, భాస్కర్, అశోక్, వికాస్ టైలర్ నరసింహ, ఆయా గ్రామాల శివ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామంలో మంచినీటి సమస్యను రానివ్వను గ్రామ సర్పంచ్ జెట్రం తిరుపతి రెడ్డి



**మద్దూరు సూర్య న్యూస్ :** గ్రామంలో ముందస్తుగా ఎండాకాలం సమీపిస్తుండటంతో గ్రామంలోమంచినీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్ జెట్రం తిరుపతిరెడ్డి ఒకటో వార్డు మెంబర్ ఎండి బాబు ఆధ్వర్యంలో గ్రామంలోని ఒకటవ వార్డులో గేట్ దగ్గర ఉన్న బోరింగు ను తీసి సింగల్ ఫేస్ మోటర్ వేయడం జరిగింది గ్రామంలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం

- 16వ డివిజన్ అభివృద్ధి కృషిచేస్తా
- అందరికి అందుబాటులో ఉంటా
- బిజెపి అభ్యర్థి వద్త్య జ్యోతి లక్ష్మణ్ నాయక్



**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి 16వ డివిజన్ అభ్యర్థి వద్త్య జ్యోతి లక్ష్మణ్ నాయక్ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బోయపల్లి, ముమత్యాన్‌పల్లి ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. వార్డులో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. సిసి రోడ్ల నిర్మాణం, విధి దీపాల ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సామాజిక పెన్షన్ల మంజూరిపై చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నారు. స్థానిక యంపి డికె అరుణ సహకారంతో డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

## గెలుపు దిశగా 9 వార్డు అభ్యర్థి మహిముద్

- ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి
- వార్డు అభివృద్ధే ధేయ్యంగా పని చేస్తా
- 9 వార్డు కౌన్సిలర్ మహిముద్



**మద్దూరు సూర్య న్యూస్ :** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 9 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహిముద్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు లో మద్దతు దారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిముద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీ లో నేను 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు.

# బండమీదిపల్లిలో యంఎస్‌ఆర్‌కు విజయ సంకేతం

- ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ నేత
- పాల్గొంటున్న కాంగ్రెస్ ప్రముఖులు





**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బిఆర్‌యస్, బిజెపి పార్టీలు నువ్వా-నేనా అనే రీతిలో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమైయ్యారు. కార్పోరేషన్ పరిధిలోని 11వ వార్డు బండమీదిపల్లి అభ్యర్థి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారెపల్లి సురేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ పార్టీకి సరైన అభ్యర్థి కావడంవల్ల వార్డులో ఆయనకు మద్దతుగా ఎంతోమంది ప్రముఖులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అండదండాలతో బరిలోకి దిగిన యంఎస్‌ఆర్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. బండమీదిపల్లి, గొల్లబండ తాండ, శ్రీలంకా, బుడగజంగాల కాలని, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలలో గత మూడురోజుల నుండి ప్రచారంలో మునిగి తేలిన యంఎస్‌ఆర్‌కు విజయ సంకేతాలు కన్పిస్తున్నాయి అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నాయి. మిగిత పార్టీలలో పోటీలో ఉన్న అభ్యర్థులు యంఎస్‌ఆర్‌కు ధీటుగా లేకపోవడమే ఇందుకు కారణమని వారు విశ్లేషిస్తున్నారు. బండమీది పల్లి డివిజన్‌ను బంగారుపల్లిగా, మరో బంజారహిల్స్‌గా మారుస్తానని సురేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేస్తున్నారు. బైపాస్ రావడంవల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఒక కార్పోరేటర్‌గా డివిజన్‌ను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. కేవలం తన స్వార్థంకోసం పోటీ చేయడం లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు గడుస్తున్నా తనకు పార్టీ పరంగా కాని, ప్రభుత్వ పరంగా కాని ఎలాంటి పదవులు లేవని ప్రజా సేవ చేయాలని సంకల్పంతోనే ఒక మంచి అవకాశం వచ్చినందున కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్నాని గుర్తుచేశారు. తాను గెలిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాల తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, హైమాక్స్ లైట్లను ఏర్పాట్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని యం. సురేందర్‌రెడ్డి హామీ ఇస్తున్నారు. మొత్తం పైన బండమీదిపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురేందర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో అనుకూల వాతావరణం కన్పిస్తుంది.

# అవకాశం ఇవ్వండి... పాలమూరు రూపురేఖలు మారుస్తా...

- 37వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి నేహశ్రీ
- అందరి చూపు ఈ వార్డుపైనే







**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మొట్టమొదటి సారి ఎన్నికల బరిలోకి దిగిన తనకు కార్పోరేటర్‌గా గెలిపించే అవకాశం ఇస్తే డివిజన్‌తో పాటు పాలమూరు రూపురేఖలు మారుస్తానని 37వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి యువ న్యాయవ్యాది నేహశ్రీ అన్నారు. సుధీర్ఘకాలంగా తన నాన్న యన్‌పి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక సేవలు అందించారు. అదేవిధంగా పట్టణ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. ఒక న్యాయవాధిగా పేద ప్రజలకు ఎంతో సేవలందించారు. ఇప్పుడు 37వ డివిజన్‌లో బిసి మహిళకు అవకాశం రావడంతో తాను పోటీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బలమైన క్యాడర్ ఉండడంతో తన గెలుపు అవకాశాలు ఉన్నాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే తన గెలుపుకు విజయ సోపానాలు అని ఆమె అన్నారు. న్యాయవాది వృత్తిలో ఉన్నప్పటికి ప్రజా సమస్యలపై అవగాహన ఉందన్నారు. తన తండ్రి సహకారంతో డివిజన్ అభివృద్ధితో పాటు అవకాశం వస్తే సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, సహకారంతో మేయర్ పదవి దక్కితే కార్పోరేషన్ అభివృద్ధికోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నేహశ్రీ ప్రజలకు వాగ్దానం చేస్తున్నారు.

# అడుగడుగున జన నీరాజనం బంగారు గోవిందు
# గెలుపు ఖాయం అంటూ వార్డు సభ్యుల ధీమా

- నన్ను గెలిపిస్తే వర్డు ప్రజలకు రుణపడి ఉంటా అభ్యర్థి బంగారు గోవిందు



**మద్దూరు సూర్య న్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 10వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బంగారు గోవిందు అన్నారు శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 10 వ వార్డు లో మద్దతు దారులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీ లో నేను 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని, అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ ఇంచార్జీ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కృషితో ఇప్పటికే అండర్ డ్రైనేజీ నిర్మాణం, సీసీరోడ్ల మిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏపార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో 8 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, రఘుపతి రెడ్డి, కే తిరుపతి రెడ్డి, రవికుమార్,10 వార్డు ఇన్చార్జి నిడ్జింత విజయ్,గ్రామ అధ్యక్షుడు యాసిన్, దేవ్యా నాయక్ శ్రీనివాస్ రెడ్డి అశోక్ గౌడ్, పోలీసు మహేందర్ రెడ్డి, మహిముద్, మంజుల మల్లేష్, బాగ్యాశ్రీ, శంకర్ రెడ్డి, గ్రామస్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757